నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విశాఖపట్నం సంపుటి : 60 సంచిక : 319 • పేజీలు : 8 • ఆదివారం 11 ఆగస్టు 2024 • వెల : రూ. 5.00
Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati

బ్రెజిల్‌లో విమాన ప్రమాదం

- సావోపాలో వద్ద కుప్ప కూలిన విమానం - 61మంది ప్రయాణికుల దుర్మరణం

వయనాడ్ బాధితులను ఆదుకుంటాం

- ◆ క్షతగాత్రులకు ప్రధాని నరేంద్ర మోడీ పరామర్శ
- ◆ ఏరియల్ సర్వే ద్వారా విలయ ప్రాంత వీక్షణం
- ◆ సీఎం పినరయితో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ సమీక్ష
- ◆ అంతా కలిసి పనిచేస్తేనే బాధితులకు అండగా ఉండగలము..
- ◆ వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి విలయ తాండవం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించిన మోదీ
- ◆ ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అంతా కలిసి పనిచేయాలి
- ◆ కేరళ ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం వారికి సాయం చేస్తోంది..
- ◆ అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రధాని హామీ

వయనాడ్,ఆగస్టు 10 : కేరళలో ప్రకృతి ప్రకోపానికి బలైన వయనాడ్ బాధితులకు అండగా ఉంటామని ప్రధాని మోడీ ప్రకటించారు. వారికి తగి సహాయం అందిస్తా మని అన్నారు. వయనాడ్ విలయ ప్రాంతంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. భారీ వర్షాలు, వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులు, ప్రాణాలతో బయటపడిన వారిని మోదీ పరామర్శించారు. అనంతరం కేరళ సీఎం పినరయి విజయన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, కేంద్రమంత్రి సురేష్ గోపి, ఇతర యవనాడ్ ఉన్నతా అధికారులతో ప్రధాని సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. వయనాడ్‌లో కొండ చరియలు మిగతా 7లో

త్వరలో తెలంగాణ అధ్యక్షుడి నియామకం

- తెలంగాణలో టిడిపి బలోపేతానికి కృషి
- సభ్యత్వ నమోదు తదితర అంశాలపై చర్చించిన చంద్రబాబు

7

బంగ్లాలో మరోమారు అల్లర్లు

- ◆ సుప్రీం జడ్జిలు లక్ష్యంగా నిరసనలు..
- ◆ తక్షణం జడ్జిలు రాజీనామా చేయాలంటూ ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 10 : బంగ్లాదేశ్‌లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఈసారి నిరసనకారులు సుప్రీంకోర్టును లక్ష్యంగా మిగతా 7లో

ముయిజ్జుతో జైశంకర్ భేటీ

- భారత్-మాల్దీవుల మధ్య సంబంధాలు మరింత బలోపేతం
- మాల్దీవుల పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

న్యూఢిల్లీ,ఆగస్టు 10 : మాల్దీవుల పర్యటనలో ఉన్న భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో మిగతా 7లో

గాజాపై ఇజ్రాయెల్ దాడి..

-100 మందికి పైగా మృతి!

గాజా,ఆగస్టు 10 : హమాస్, హెజ్ బొల్లాల కీలక నేతల హత్యల నేపథ్యంలో ఇజ్రాయెల్‌పై ఏ క్షణమైనా దాడులు జరిగే ప్రమాదం పొంచి ఉండటంతో.. పశ్చిమాసియాలో పరిస్థితులు తీవ్ర ంగా మారాయి. ఈ సమయంలో కూడా గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. తాజాగా తూర్పు గాజాలోని ఓ మిగతా 7లో

తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు..

- ◆ పరిశీలిస్తామన్న మంత్రి రామ్మోహన్ నాయుడు
- ◆ విమానాశ్రయాల భద్రతలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాము..
- ◆ మోదీ సూచనలతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
- ◆ బాబు హయాంలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బీజం..?

హైదరాబాద్, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును పరిశీలిస్తామని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విమానాశ్రయాల మిగతా 7లో

స్వర్ణోత్సవాలు చేసుకోవడం సంతోషదాయకం

- ◆ 'ఈనాడు'కు విలువలు, విశ్వసనీయతే కవచాలు
- ◆ 'ఈనాడు' యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి స్వర్ణోత్సవ శుభాకాంక్షలు
- ◆ ఏపీ డిప్యూటీ సీఎం పవన్

అమరావతి, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): విశాఖ సాగర తీరంలో ఆవిర్భవించిన 'ఈనాడు' దిన పత్రిక 50 వసంతాలు పూర్తి మిగతా 7లో

మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకోవాలి

- ◆ మహనీయుల జీవిత చరిత్రతో మ్యూజియం
- ◆ అమరావతిలో ఏర్పాటు చేయడం సముచితం
- ◆ రాజకీయ నాయకులకు సానుకూల దృక్పథం ఉండాలి
- ◆ నిస్వార్థ సేవా మూర్తి మాజీ ఎమ్మెల్యే కుప్పస్వామి చౌదరి
- ◆ కుప్పస్వామి చౌదరి విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు

బాపట్ల,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): రాజధాని అమరావతిలో మహనీయుల జీవిత చరిత్రతో మ్యూజియం ఏర్పాటు చేయాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు. మహనీయుల జీవిత చరిత్రలు నేటి తరాలకు మిగతా 7లో

ఏపిలో అరాచక పాలన

- ◆ ఏపిలో రెడ్‌బుక్ రాజ్యమేలుతోంది..
- ◆ హామీలకు నాది గ్యారెంటీ అని దగా..
- ◆ అబద్దపు లెక్కలు..శ్వేత పత్రాలతో మోసం
- ◆ ట్విట్టర్ వేదికగా మండిపడ్డ జగన్

7

ప్రాజెక్టులకు పాతపేర్లు మార్పు

- ◆ ఏపిలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు పాతపేర్లు పునరుద్ధరణ
- ◆ 2019-24 మధ్యలో మార్చిన పేర్ల స్థానంలో..
- ◆ 2014-19లో ఉన్న పేర్లను పునరుద్ధరిస్తూ జీవో జారీ

అమరావతి,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): ఏపీలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులకు అసలు పేర్లను పునరుద్ధరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గతంలో జగన్ ప్రభుత్వం

లోన్‌యాప్స్‌తో అప్రమత్తంగా ఉండాలి

- ◆ సైబర్ నేరాల నియంత్రణకు కమాండ్ వ్యవస్థ..
- ◆ సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు అడుగులు
- ◆ లోన్‌యాప్స్ వల్ల అధికంగా యువత ఆత్మహత్యలు
- ◆ ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయి
- ◆ కీలక నిర్ణయం తీసుకున్న ఏపీ ప్రభుత్వం : అనిత

అమరావతి,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సైబర్ నేరాల నియంత్రణకు కొత్త వ్యవస్థను సిద్ధం చేసింది. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోందని హోం మంత్రి అనిత చెప్పారు. అందులో భాగంగా అపరిచితుల మిగతా 7లో

కూటమికి ఓటమి ఖాయం

- ◆ కూటమి అభ్యర్థిని తేల్చుకోవడం లేదు
- ◆ 12న నామినేషన్ వేస్తానన్న బొత్స సత్యనారాయణ
- ◆ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తాం..
- ◆ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వైసిపి

విశాఖ,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ దూసుకు పోతోంది. జీవీఎంసీ కార్పొరేటర్లతో

గూగుల్ ప్రధాన కార్యాలయంలో సీఎం రేవంత్

- ◆ తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ..
- ◆ పలు అంశాలపై అధికారులతో సీఎం రేవంత్ చర్చ
- ◆ సెంటర్ విస్తరణకు జోయిటిస్ కంపెనీ సుముఖం
- ◆ తెలంగాణలో వ్యాపారవృద్ధికి అపారమైన అవకాశాలు
- ◆ కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం

హైదరాబాద్,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతిని ధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

నిరుద్యోగపర్వం

దేశంలో నిరుద్యోగిత పెరిగిపోతోందని నివేదికలు చెబుతున్నాయి. మొన్న డిసెంబర్ నాటికి ఈ రేటు 8.3శాతానికి ఎగబాకిందని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ' (సీఎంఐఈ) అందించిన నివేదిక ద్వారా అర్థమవుతోంది. పట్టణాల్లో నిరుద్యోగం మరింత ప్రబలుతున్నట్లు సంఖ్యలు చెబుతున్నాయి.కొన్ని నెలల పరిధిలో ఇదే అధికమని తెలుస్తోంది. పట్టణాలతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాలు కాస్త మెరుగ్గా ఉన్నాయని చెప్పవచ్చు.గతంలో కరోనా సృష్టించిన ఆర్థిక మందగమనం, ప్రపంచంలో వచ్చిన మార్పులు, ఉక్రెయిన్ –రష్యా యుద్ధం మొదలైనవి ఈ దుస్థితికి ప్రధానమైన కారణమని భావించాలి. పెరుగుతున్న ధరలు, డిమాండ్ మందగించడం, ఆర్థిక రికవరీ నెమ్మదించడం మొదలైన కారణాల వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయన్నది చేదునిజం. నిరుద్యోగపర్వంలో రాజస్థాన్, హరియాణా, ఝార్కండ్, బీహార్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చుకుంటే దక్షిణాది రాష్ట్రాలు కాస్త మెరుగ్గా ఉండడం మనకు కాస్త ఆనందాన్ని ఇచ్చే అంశం. కరోనా కాలంలో లక్షలాదిమంది ఉపాధిని, ఉద్యోగాలను కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ స్థితి నుంచి సాధారణ స్థాయికి చేరుకోవాలంటే ఇంకా కొంత సమయం పట్టవచ్చునని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉపాధి, ఉద్యోగకల్పనలో ప్రయాణం మందకొడిగా సాగడమేకాక, వినిమయం కూడా గణనీయంగా పడిపోయిందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. తయారీరంగం ఇంకా ఊపందుకోవాల్సివుంది. ద్రవ్యోల్బణం భయాలు, సరఫరా గొలుసులోని ఇబ్బందులు తయారీరంగంపై దుష్ప్రభావాన్ని చూపించాయి. ముడిపదార్థాల ధరలు పెరగడం, నిర్వహణ ఖర్చులు కూడా చేయిదాటిపోవడం తయారీరంగాన్ని కుదిపేసింది. తయారీ కార్యకలాపాలు కొంత ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, ఉత్పత్తి పెరుగుతోందని సంబంధిత వర్గాలు అంటున్నాయి. ఈ పరిణామాన్ని గుడ్డిలోమెల్ల అనుకోవాలి. ఇది ఇలా ఉండగా, మన దేశంలో భవిష్యత్తులో నిరుద్యోగ సమస్యే ఉండదని మన ప్రధాని నరేంద్రమోదీ అంటున్నారు. స్వావలంబన సాధించేందుకు ఆత్మనిర్భర్ వైపు దేశం అడుగులు వేస్తోందని ప్రధానమంత్రి గట్టిగా చెబుతున్నారు. ప్రజలంతా స్థానికంగా తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తే దేశంలోని నిరుద్యోగ సమస్య తీరుతుందని నరేంద్రమోదీ జాతికి సూచిస్తున్నారు. కాకపోతే, నిరుద్యోగం పూర్తిగా సమసిపోవాలంటే మరో పాతికేళ్ళు ఆగాలని ప్రధాని అంటున్నారు. ప్రతిపక్షాలు మాత్రం 'మేక్ ఇన్ ఇండియా'పై మండిపడుతున్నాయి. దేశం నుంచి పలు అంతర్జాతీయ వాహన తయారీ సంస్థలు నిష్క్రమించాయని, అందుకు, కేంద్రప్రభుత్వం తీరే కారణమని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. గత ఐదేళ్లలో దాదాపు రెండుకోట్లమంది ఉద్యోగాలు కోల్పోయారని మీడియాలో వచ్చిన కథనాలే ప్రబలిన నిరుద్యోగితకు ప్రత్యక్ష సాక్ష్యమని విపక్షనేతలు వాపోతున్నారు. ఉపాధిలేమితో ఉత్పాతం రాకుండా చూసుకోవడం ప్రభుత్వాల బాధ్యత, సారవంతమైన పంటభూములు, అపారమైన ఖనిజ సంపద, సహజవనరులు అనేకం మనకున్నాయి. వాటిని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవడంలో మనం ఎంతో వెనకబడి ఉన్నామన్నది పచ్చినిజం. పల్లెలను ఉత్పత్తి కేంద్రాలుగా మార్చి, పరిశ్రమలను, పెట్టుబడులను ఆకర్షిస్తే గ్రామీణభారతంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు.. ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా చురుకుగా ముందుకు సాగాలి. కష్టాలను అధిగమిస్తూ, కొత్త అవకాశాలను సృష్టించుకుంటూ, స్పృశించని రంగాల వైపు దృష్టి సారించడం, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను ఎన్నుకోవడం మొదలైనవి పరిష్కార మార్గాలు. నిరుద్యోగం శాపం కారాదు. ప్రతిభకు సానబడుతూ, అవసరాలను, ఎక్కువ డిమాండ్ ఉన్న రంగాలను గుర్తిస్తూ ముందుకు సాగడం శ్రేయస్కరం. ఉద్యోగిత, ఉపాధి పెరుగుదలలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు, వ్యక్తులు కూడా భాగస్వామ్యం కావాలి. ఏలికలు హృదయపూర్వకంగా దృష్టిపెడితే, నిరుద్యోగిత దూరమవుతుంది. యువతలో నాణ్యతా ప్రమాణాలు పెరగాలి. ఉత్పాదకతను పెంచడం ముఖ్యం. జాతి నిర్మాణంలో వారిని భాగస్వామ్యులను చేయాలి. అభివృద్ధిలో కేంద్ర –రాష్ట్ర సంబంధాలు కూడా కీలకం. రాజకీయాలకు రాష్ట్రాలను తద్వారా యువతను బలిచేయడం ధర్మంకాదు. కొత్త పరిశ్రమలు, సంస్థలు, వ్యవస్థలు నిర్మాణమయ్యే క్రమంలో రాష్ట్రాలన్నింటికి సరియైన వాటాలు దక్కాలి. వెనుకబడిన రాష్ట్రాలకు, కష్టాల్లో ఉన్న రాష్ట్రాలకు వాటాలు పెరగాలి. అమెరికాలో ఐటీ రంగం కుదేలవుతోంది. వేలాదిమంది ఉద్యోగాలు కోల్పోతున్నారు, ఆర్థికమాంద్యం అగ్రరాజ్యాన్ని భయపెడుతోంది. మనవాళ్లు ఎందరో అక్కడ ఉద్యోగాలు పోగొట్టుకుంటున్నారు. ప్రపంచంలో పలుదేశాల్లో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి, కొన్ని దేశాల మధ్య యుద్ధం ఇప్పటికే పెద్ద శబ్దాలు చేస్తున్నాయి. అసంతృప్తి, ఆగ్రహంలో వున్న విద్యార్థుల దెబ్బకు బంగ్లాదేశ ఏలిక అధికారాన్ని కోల్పోవడమే కాక, తన దేశం నుంచి పారిపోవాల్సివచ్చింది. యువతతో తస్మాత్ జాగ్రత్త!

స్వతంత్ర భారతదేశానికి సంబంధించి ఆసక్తికరమైన అంశాలు

భారత దేశ స్వాతంత్ర్యానికి సంబంధించి కొన్ని ఆసక్తికర అంశాలు ఇలా ఉన్నాయి. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం లభించిన రోజున ఢిల్లీకి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న బెంగాల్‌లోని నోవాఖలీలో ఉన్నారు. అక్కడ ఆయన హిందూ, ముస్లింల మధ్య మత ఘర్షణలను అడ్డుకోడానికి నిరాహారదీక్షలో నిమగ్నమై ఉన్నారు. దేశ విభజనతో ముఖ్యంగా పంజాబు, బెంగాలులలో పెద్దఎత్తున సంభవించిన వలసల వల్ల మత కలహాలు, మారణకాండలు ప్రజ్వరిల్లాయి. 1947లో కాశ్మీరు విషయమై భారత్ – పాకిస్తాన్ యు తరువాత ఇంటా, బయటా పరిస్థితి మరింత క్షీణించింది. ముస్లిములందరినీ పాకిస్తాను పంపాలనీ, కలసి బ్రతకడం అసాధ్యమనీ వాదనలు నాయకుల స్థాయిలోనే వినిపించ సాగాయి. ఈ పరిస్థితి గాంధీకి పిడుగు దెబ్బ వంటిది. దీనికి తోడు విభజన ఒప్పందం ప్రకారము పాకిస్తానుకు ఇవ్వవలసిన 55 కోట్ల రూపాయలను ఇవ్వడానికి భారత్ నిరాకరించింది. ఆ డబ్బు భారతదేశంపై యుద్ధానికి వాడ బడుతుందని పటేల్ వంటి నాయకుల అభిప్రాయం. కాని అలా కాకుంటే పాకిస్తాన్ మరింత ఆందోళన చెందుతుందనీ, దేశాల మధ్య విరోధాలు ప్రబలి మత విద్వేషాలు సరిహద్దులు దాటుతాయనీ, అంతర్యుద్ధానికి దారి తీస్తుందనీ గాంధీ అభిప్రాయం. ఈ విషయమై ఆయన ఢిల్లీలో తన చివరి ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించాడు. ఎవరెంతగా ప్రాధేయపడినా ఆయన తన దీక్ష మానలేదు. చివరకు ప్రభుత్వం దిగివచ్చి పాకిస్తానుకు డబ్బు ఇవ్వడానికి అంగీకరించింది. హిందూ, ముస్లిం, సిక్కు వర్గాల నాయకులు సఖ్యంగా ఉండటానికి కట్టుబడి ఉన్నామని

ఆయనవద్ద ప్రమాణం చేశారు. అప్పుడే ఆయన నిరాహార దీక్ష విరమించారు. అయితే ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వస్తుందనే విషయం పక్కాగా తెలియగానే జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్ భాయి పటేల్ మహాత్మా గాంధీకి లేఖ రాశారు. అందులో "ఆగస్టు 15 మన మొదటి స్వాతంత్ర్య దినోత్సవం అవుతుంది. కనుక మీరు జాతిపిత. ఇందులో పాల్గొని మీ ఆశీస్సులు అందించండి" అని కోరారు. గాంధీజీ ఆ లేఖకు సమాధానం ఇస్తూ, అందులో "కలకత్తాలోని హిందూ–ముస్లింలు ఒకరి ప్రాణాలు ఒకరు తీసుకుంటున్నప్పుడు నేను సంబరాలు జరుపుకోడానికి ఎలా రాగలను. ఈ ఘర్షణలు ఆపడానికి నేను నా ప్రాణాలైనా ఇస్తా" అని పేర్కొన్నారు. జవహర్ లాల్ నెహ్రూ తన చారిత్రక ప్రసంగం 'ట్రస్ట్ విత్ డెస్టినీ'ని ఆగస్టు 14న అర్ధరాత్రి వైస్రాయ్ లాంజ్ (ప్రస్తుత రాష్ట్రపతి భవన్) నుంచి చేశారు. నెహ్రూ అప్పటికి ప్రధాన మంత్రి కాలేదు. ఆయన ప్రసంగాన్ని ప్రపంచమంతా విన్నది.

కానీ, గాంధీ ఆరోజు 9 గంటలకే నిద్రపోయారు. లార్డ్ మౌంట్‌బాటన్ 1947 ఆగస్టు 15న తన ఆఫీసులో పనిచేశాడు. మధ్యాహ్నం నెహ్రూ ఆయనకు, తన మంత్రిమండలి సభ్యుల జాబితాను అందించాడు. తర్వాత ఇండియా గేట్ దగ్గర ప్రిన్సెస్ గార్డెన్‌లో ఒక బహిరంగ సభలో మాట్లాడాడు. ప్రతి స్వాతంత్ర్య దినోత్సవం రోజున భారత ప్రధాన మంత్రి ఎర్రకోటపై జెండా ఎగుర వేస్తారు. కానీ, 1947 ఆగస్టు 15న మాత్రం అలా జరగలేదు. లోక్‌సభ సెక్రటేరియట్ లోని పత్రాల ప్రకారం 1947 ఆగస్టు 16న నెహ్రూ ఎర్ర కోటపై భారత జెండాను ఎగుర వేశారు. భారత అప్పటి వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటన్ ప్రెస్ సెక్రటరీ కాంప్‌బెల్ జాన్సన్ వివరాల ప్రకారం మిత్ర దేశాల సేనల ముందు జపాన్ లొంగిపోయి, 1947 ఆగస్టుకు రెండేళ్లైన సందర్భంగా భారత దేశానికి స్వతంత్రం ఇవ్వాలని నిర్ణయించారు. ఆగస్టు 15 వరకూ భారత్, పాకిస్తాన్ మధ్య సరిహద్దు రేఖను నిర్ణయించ లేదు. దానిని ఆగస్టు 17న రాడ్‌క్లిఫ్ లైన్‌గా ప్రకటించారు. ఆగస్టు 15న భారత దేశానికి విముక్తి లభించింది. కానీ దేశానికి అప్పటివరకూ జాతీయ గీతం ఏదీ లేదు. జనగణమణ గీతాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ 1911లోనే రాసి ఉంచారు. అయితే, అది 1950లో జాతీయగీతం గౌరవాన్ని పొందింది. ఆగస్టు 15న భారత్‌తో పాటు మరో మూడు దేశాలు కూడా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయి. దక్షిణకొరియా జపాన్ నుంచి 1945 ఆగస్టు 15న స్వతంత్రం పొందింది. బహరీన్‌కు 1971 ఆగస్టు 15న బ్రిటన్ నుంచి విముక్తి లభించింది. కాంగో 1960 ఆగస్టు 15న ఫ్రాన్స్ నుంచి స్వాతంత్రం పొందింది.

కల్కి రాక గుర్తుగా కల్కి జయంతి

– ఈ రోజు కల్కి జయంతి

కల్కి రాక గుర్తుగా కల్కి జయంతి పండుగ జరుపుకుంటారు. భగవంతుడు విష్ణువు యొక్క పదవ అవతారం (అవతారం) భగవంతుడు కల్కి. దేవుడి యొక్క మొత్తం 10 అవతారాలలో, 9 ఇప్పటికే అవతారమెత్తారు మరియు పదవ వంతు అంటే తుది అవతారం, లార్డ్ కల్కి అవతార్ స్పష్టంగా కనబడుతుంది. సత్య యుగ పునరుజ్జీవనం చెడు పనులు (అధర్మం) తొలగించుటకు, మహావిష్ణు కల్క్యావతారము రూపంలో వస్తారని భావిస్తున్నారు కలియుగం. అందువల్ల, ప్రపంచంలోని దేవత రాకను ఊహించి ఆనందించడానికి ఈ పండుగను కల్కి జయంతిగా దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. సంస్కృత పదం, "కల్కా" నుండి, 'కల్కి' అనే పేరు వచ్చింది. "కల్కి" అనే పేరు ఈ విశ్వం నుండి అన్ని రకాల మలినాలను మరియు ధూళిని తొలగిస్తుంది. ఈ ప్రపంచం నుండి చీకటి శక్తులను మరియు చెడును తొలగించడానికి విష్ణువు కల్కి రూపంలో కనిపిస్తాడని నమ్ముతారు, తద్వారా ఈ విశ్వంలో ధర్మం (ధర్మం) మరియు శాంతిని తిరిగి ఏర్పరుస్తుంది.

కల్కి జయంతి ఎప్పుడు?:

హిందూ మతం పంచాంగము, కల్క్యావతారము జయంతి శుక్ల పక్షం ఆరవ రోజున శ్రావణ మాసంలో జరుపుకుంటారు. కల్కి జయంతి కోసం శుభ ముహూర్తన అన్ని ఆచారాలు అలాగే కల్కి జయంతి పూజలు అత్యంత సందర్భోచితమైన మరియు అదృష్ట సమయంలో ప్రదర్శించినప్పుడు ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి. కల్క్యావతారము పూజ వేడుక మరియు సంప్రదాయాలకు ప్రారంభించే ముందు.

కల్కి జయంతి యొక్క ప్రాముఖ్యత:

శ్రీమద్ భాగవతంలో, కల్కి విష్ణువు యొక్క పదవ అవతారంగా గుర్తించబడింది, అతను కలియుగం యొక్క ప్రస్తుత దశను

ముగించి, సత్య యుగాన్ని తిరిగి తీసుకురావడానికి కనిపిస్తాడు. భక్తులు విష్ణువును ఆశీర్వదించమని ఆరాధిస్తారు మరియు ప్రార్థిస్తారు మరియు వారు చేసిన చెడు పనులకు లేదా పాపాలకు కూడా క్షమాపణ కోరుకుంటారు. భక్తులు కూడా ప్రశాంతమైన జీవితం కోసం ప్రార్థిస్తారు మరియు ముగింపు ఎప్పుడు వస్తుందో తెలియదు కాబట్టి ఆశీర్వాదం కోరుకుంటారు. ప్రజలు తమ జీవితకాలంలో కష్టాలు లేకుండా మరియు ప్రశాంతంగా ఉండేలా ఈ రోజున ఉపవాసం పాటిస్తారు. కల్కి మానవ జాతి ముగింపుకు ప్రతీక అయిన విష్ణువు యొక్క అత్యంత భయంకరమైన అవతారాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. భక్తులు పూజలు చేస్తారు మరియు ముగింపు దగ్గర పడుతుందని భావించి మోక్షాన్ని పొందటానికి ఉపవాసం పాటింస్తారు మరియు పాపాలకు దయ కోరడం ముగింపుకు ముందు మంచిది.

కల్కి దేవత యొక్క ఎనిమిది అత్యున్నత లక్షణాలను సూచిస్తుంది మరియు అతని ముఖ్య ఉద్దేశ్యం విశ్వాసం లేని ప్రపంచం యొక్క విముక్తి. కలియుగం ఒక చీకటి యుగంగా పరిగణించబడుతుంది, ఇక్కడ మతం మరియు విశ్వాసం ప్రజలు విస్మరిస్తారు మరియు వారు భౌతికవాద ఆశయం మరియు దురాశతో దూరంగా ఉంటారు. వివిధ అవినీతి రాజులను చంపిన తరువాత, కల్కి ప్రభువు మానవుల హృదయాల్లో భక్తిని ఒప్పించగలడని నమ్ముతారు. ప్రజలు మతతత్వ మార్గాన్ని అనుసరించడం ప్రారంభిస్తారు మరియు స్వచ్ఛత మరియు విశ్వాసం యొక్క యుగం తిరిగి వస్తుంది.

కల్కి జయంతి ఆచారాలు: కల్కి జయంతి యొక్క వివిధ ఆచారాలు ఉన్నాయి. కల్క్యావతారము జయంతి పండుగను, ప్రజలు రోజంతా ఉపవా సాలు. విష్ణువు యొక్క ఆశీర్వాదం నారాయణ మంత్రం , విష్ణు సహస్రనామ మరియు ఇతర మంత్రాలను 108 సార్లు ప్రజలు జపిస్తారు. పూజ తరువాత ఉపవాసం ప్రారంభించేటప్పుడు భక్తులు బీజ మంత్రాన్ని జపిస్తారు.దేవతల విగ్రహాలను పంచమృతంతో పాటు నీటితో కడుగుతారు. విష్ణువు యొక్క వివిధ పేర్లు జపించబడతాయి. కల్క్యావతారము జయంతి రోజున అది బ్రాహ్మణులకు ఆహార దానం ముఖ్యం. కల్కి జయంతి ఒక ముఖ్యమైన హిందూ పండుగ, ఇది కలియుగం యొక్క ముగింపు మరియు సత్య యుగం యొక్క పునఃస్థాపనను గుర్తుచేస్తుంది. అందుకే, ఈ పండుగకు హిందూ సంస్కృతి మరియు మతంలో చాలా ప్రాముఖ్యత ఉంది.

సాధువుల ఆధ్యాత్మిక ప్రపంచం

హిమాలయ పర్వతశ్రేణులు.. మంచు కొండల మధ్యన ఆశ్రమాలు.. అఖారాలు... ఆశ్రమాల్లో సాధు సంతులు.. నిస్సంగులు.. గడ్డ కట్టే చలిలో ఆవాసాలు.. దొరికితేనే తిండి.. దొరక్కపోతే గాలే భోజనం.. బట్టలూ అంతంత మాత్రమే.. దిగంబరులకైతే ఆ వస్త్రాల బాధా లేదు. మామూలు వాతావరణానికి భిన్నమైన పరిస్థితుల్లో దేవుడి ఉపాసనే ప్రాణంగా బతికే ఈ జీవుల ఆయుష్షు ఎంతో తెలుసా? మినిమమ్ హండ్రెడ్ ఇయర్స్.. ఇంకా ముందుకు వెళ్తే 150 ఏళ్లు 250 ఏళ్ల పాటు జీవించిన వాళ్లూ ఉన్నారంటే నమ్ముతారా? నమ్మాల్సిందే మరి..1.150 ఏళ్లు.. వినిడానికి వింతగానే ఉంది కదా? ఇన్నేళ్లు జీవించటం మానవ మాత్రుడికి సాధ్యమేనా? యెస్.. సాధ్యమే.. హిమాలయాల్లో మనకు కనిపించే సిద్ధపురుషులు చాలా మంది వందేళ్లకు పైగా వయసున్న వాళ్లే.. వారిలో ఒకరిద్దరు 250 సంవత్సరాలు కూడా జీవించిన వారున్నారు. ప్రతికూల వాతావరణంలో, నియమిత ఆహారం లేని చోట అంతకాలం ఎలా జీవించి ఉంటున్నారు. మరి మనం అలా ఎందుకు ఉండలేకపోతున్నాం పట్టణాల్లో ఉండే జనం 50 ఏళ్లకే ఎందుకు బాల్చీ తన్నేస్తున్నాడు? వాట్ ఈజ్ ది మిస్టరీ... 2.ఒకరి వయసు 120 ఏళ్లు. మరొకరు 150 ఏళ్లు ఇంకొకరికి ఏకంగా 250 ఏళ్లు. కలా? నిజమా? ఇంతకాలం జీవించిం దెవరు? పురాణాల్లో దేవతలు కారు.. మన కళ్ల ముందున్న సాధువులు. హిమాలయాల్లోని సంతులు.. మంచు కొండల నడుమ ఉండే సిద్ధులు ప్రతికూల వాతావరణంలో జీవించే సన్యాసులు దేవ్రాబాబా.. ఈయన ఉత్తరప్రదేశ్ నుంచి హిమాలయాలకు వచ్చారు. అక్కడే ఉంటున్నారు. ఈయన ఫోటోను ఇంటర్నెట్‌లో చూడవచ్చు కూడా.. ఈయన వయస్సు మాత్రం 250 సంవత్సరాలు. ఈయన పుట్టింది 1772 మార్చిలో.. చిన్నప్పుడే హిమాలయాలకు వచ్చి అక్కడే స్థిరపడి పోయారు.. ఈశ్వరుడి ఉపాసనలో జీవితం గడపుతున్నారు.. హిమాలయాల్లో చాలా క్లిష్టమైన ప్రాంతంలో ఆయన ఆశ్రమం ఉంది. ఈయన ఇక్కడే ఉన్నా చాలా కాలం పాటు ఎవరికీ దర్శనమిచ్చేవారు కారు.. ఈయన పాదస్పర్శతో అన్ని కోరికలూ తీరుతాయని ప్రజల విశ్వాసం.. ఈయన ఇంతకాలం జీవించి ఉండటం విదేశీ మీడియాకూ మిస్టరీగా మారింది.. దీనిపై తెగ రీసర్చ చేసింది.. పాపం ఆ జర్నలిస్టులు సైతం ఆయన పాదాల్ని శిరసుపై ఉంచుకుని వెళ్లిపోవటం తప్ప ఏమీ చేయలేకపోయారు. 3 కోరుకున్నప్పుడు మరణించటం సాధ్యమేనా? మామూలు మనుషులకు సాధ్యం కానిది. సాధు సంతులకు ఎలా సాధ్యపడింది? వందేళ్లకు పైగా ఎలా జీవించి ఉండగలుగుతున్నారు? సైన్సకు సైతం అంతుపట్టని మృత్యురహస్యం. చావును జయించిన సాధువులు వాళ్లు ఉండే మంచుకొండల నడుమ మామూలు మనుషులు క్షణం కూడా ఉండలేరు. అక్కడికి వెళ్లాలంటే కట్టుదిట్టంగా తయారవుతారు. ఒళ్లంతా ఉన్నితో కప్పుకుని కానీ కదలలేరు. సన్యాసులు ఏళ్ల తరబడి ఎలా జీవనం గడుపుతున్నారు. అంతే కాదు. వారి జీవన విధానం కూడా పూర్తి డిఫరెంట్‌గా ఉంటుంది.. అలాంటి ప్రతికూల వాతావరణంలో వాళ్లు వందల సంవత్సరాలు జీవిస్తున్నప్పుడు, మనకు ఎందుకు సాధ్యం కావటం లేదు? 4.మనం ఎన్నేళ్లు బతుకుతాం? మహా అయితే 50 ఏళ్లు కాకుంటే అరవై ఏళ్లు.. అంతకన్నా ఆశ లేదు లెండి... ఇప్పటికే ఎక్కువ కాలం బతికేశాం.. ఇంకేం బతుకుతాం చాల్లెద్దూ.. ఇవాళ ప్రతి ఒక్కరి నోటా సహజంగా వినిపించే మాటే ఇది ఎక్కువ కాలం బతకటం ఒకరిపై ఆధారపడటం దేనికి? హాయిగా యాభై ఏళ్లు బతికితే చాలనే వాళ్ల సంఖ్యే ఎక్కువ.. మరి ఎలాంటి కోరికలు లేని సాధువులు మాత్రం ఆయుష్షు మాత్రం ఎక్కువగా కోరుకుంటున్నారు. కోరుకుంటున్నట్లే ఉండగలుగుతున్నారు.. ఎందుకు? ఎలా? హిమాలయాలు.. ఆధ్యాత్మిక ప్రపంచం యావత్తూ పవిత్రంగా భావించే ప్రాంతం.. హిందువులకు హిమాలయాలు ఆధ్యాత్మికంగా అత్యున్నత స్థానం కైలాస్, మానస సరోవర్, గంగ, యమున, సరస్వతి, కేదార్‌నాథ్, హరిద్వార్, రుషికేష్, బద్రీనాథ్.. ఒకటా రెండా.. వందల సంఖ్యలో ఆధ్యాత్మిక పవిత్ర ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయి. భక్తి శిఖరాలు హిమాలయాలు వెండి కొండల్లో వేలుపుల వెలుగులు..ముక్కోటి దేవతల అలవాలం..సాధుసంతుల పాలిటి కల్పతరువులు. హిమాలయాల్లోని ఈ ఆధ్యాత్మిక ప్రదేశాలన్నింటిలోనూ మనకు ఎక్కువగా కనిపించేది సాధు సంతులే.. సిద్ధపురుషులే ఈశ్వరోపాసనలో తలమునకలై కనిపిస్తారు. భక్తులు వస్తే ఆశీర్వదిస్తారు.. విభూతి ఇస్తారు. లోకాన్ని పట్టించుకోరు. తమనూ పట్టించుకోరు శరీరంపై మమకారం లేదు కోరికలు లేని జీవన విధానం ఉపాసనలోనే జీవితం అందులోనే



ఆనందం అనుభవిస్తారు. సాధారణంగా కనిపించే సాధువులు అందరితోనూ మమేకమవుతారు.. మంచి చెడులు చెప్తారు. ఆశీర్వదిస్తారు.. కానీ, ఈ పర్వత శ్రేణుల్లోనే ఎవరికీ పట్టని సాధుపురుషులు ఉన్నారు.. వీళ్లకు లోకం పట్టదు. లోకానికి వీళుపట్టరు. వీళ్లు ఎవరినీ తమ దగ్గరకు రానివ్వరు.. వీళ్ల దగ్గరకు వెళ్లేందుకు అంతా భయపడతారు.. హిమాలయ సానువుల్లో అత్యంత ఎక్కువ కాలం జీవించే సిద్ధ పురుషులు వీళ్లే.. తమ వయసు గురించి కూడా వారికి అవసరం లేనట్లే ఉంటారు. హిమాలయాల్లో క్లిష్టమైన ప్రదేశాల్లో ఆర్మీ బంకర్ల వంటి గుహల్లో ఉంటారు.. మంచు కరిగిన స్వచ్ఛమైన నీటిని తాగుతారు. ఒంటి నిండా విభూతే అలంకారంగా రాసుకుంటారు. దొరికింది తింటారు. దేనిపైనా మోజు ఉండదు. అక్కడే ఈశ్వర ఆరాధనలో ఉంటారు.. ఎక్కడైనా కుంభమేళాలు జరిగినప్పుడు మాత్రం బయటి ప్రపంచంలోకి వస్తారు. పవిత్రస్నానాలు చేసి మౌనంగా తిరిగి వెళ్లిపోతారు. 5. మిగతా మనుషులకూ, హిమాలయాల్లో ఉండే సాధువులకు మధ్య తేడా ఏమిటి? వాళ్లు సుదీర్ఘ కాలం ఎలా జీవించగలుగుతున్నారు.. కేవలం ఈశ్వరుని ఉపాసించటమే వారి ఆరోగ్య రహస్యమా? లేక మరేమైనా కారణాలు ఉన్నాయా? ప్రతికూల వాతావరణం, శరీరం గడ్డకట్టే చలి, అన్నింటినీ తట్టుకునే శక్తి ఎక్కడిది? అతీంద్రియ శక్తులు ఉన్నాయా? సిద్ధులు లభించాయా? సాధువుల ఆరోగ్య రహస్యం ఏమిటి? ఇది నిజంగా అంతుపట్టని విషయం.. సైన్స పరిశోధనలు ఎన్ని చేసినా తేలని వాస్తవం.. హిమాలయాల్లో సాధువులు నిజంగా సిద్ధ పురుషులనే చెప్పాలి. మనిషి తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని నిరూపించిన వాళుతాము కోరుకున్నప్పుడు మృత్యువు దరి చేరే సామర్థ్యాన్ని సాధించిన వాళ్లు. అందుకే ఎన్నేళ్లయినా వారి శరీరం క్షీణించదు.. రోగాలు దగ్గరకు రావు. హిమాలయాల్లో సాధువుల దీర్ఘాయుష్షుకు వారు పాటించే కఠోరమైన నియమాలే కాదు. చెక్కు చెదరని ఆత్మవిశ్వాసం కారణం. సృష్టి కర్తపై అమితమైన విశ్వాసం కలిగి ఉంటారు.. ఈ లోకాన్ని సృష్టించింది.. నడిపిస్తున్నది.. నాశనం చేస్తున్నది ఈశ్వరుడేనని బలంగా నమ్ముతారు. శివుడాజ్ఞ లేకుండా చీమైనా కుట్టదని వారి నమ్మకం. దేవుడు తప్ప మిగతా లోకమంతా మిథ్య అనే వారు భావిస్తారు..తాము భగవంతుడితో సన్నిహితంగా ఉన్నట్లుగా అనుభూతి చెందుతారు. తమ ఆయుష్షుపై నమ్మకం ఉండటం రెండో కారణం. తాము కోరుకుంటే తమ జీవిత కాలాన్ని కోరుకున్నంత కాలం పెంచుకోగలమని వారు గట్టిగా నమ్ముతారు.. కేవలం కోరుకుంటే జరిగిపోతుందా అని ఆశ్చర్యపోవద్దు. ఇది వాస్తవం. మన మైండ్‌ను పూర్తిగా మన అదుపులో ఉంచుకోగలిగితే ఏదైనా సాధించవచ్చన్న అంశం మిలియన్ల కొద్దీ సందర్భాల్లో రుజువైన సంగతే. విల్‌పవర్ అన్నది అందరికీ తెలిసిన సంగతే ఆ విల్ పవరే మనల్ని మన లక్ష్యానికి చేరువ చేస్తుంది. సాధుపురుషులు సాధించింది ఇదే. తమ జీవితంపై తమకు పాజిటివ్ ఆటిట్యూడ్ ఉండటం మూడో విషయం.. మనలో చాలామందికి కరవైంది ఇదే. ఈ పాజిటివ్‌నెస్సే తగ్గిపోయింది. యూత్ సైతం లైఫ్‌లో అంతా అయిపోయినట్లు విరక్తితో మాట్లాడటం మామూలే.. కానీ, హిమాలయాల్లో సాధువులు అలా కాదు.. సృష్టికర్త తమకు ఇచ్చిన ఈ శరీరం, జీవితం ఆయనకు మాత్రమే చెందిందని నమ్ముతారు.. జీవితాన్ని ముగించేయాలనుకోవటమో.. ముగించటమో లాంటి హక్కు తమకు లేదని నమ్ముతారు.. తమపై తమకు పూర్తి అనుకూలత అనేది ఎంత బలాన్నిస్తుంద నేది హిమాలయ సాధువులను చూసి తెలుసుకోవచ్చు. అన్నింటి కంటే ముఖ్యమైంది సాధువుల్లో అంతర్గతంగా కనిపించే శక్తి.. ఆహారం, వ్యాయామాలకంటే మించిన అంతర్గత శక్తి మనిషిని అన్ని రోగాల నుంచి దూరం చేస్తుంది. శరీరంలో ఇంటర్నల్‌గా ఉండే వివిధ ఎనర్జీ సెంటర్లను పూర్తి స్థాయిలో ఆక్టివ్‌గా ఉంచటం. హిమాలయాల్లో సాధువులు మెడిటేషన్ ద్వారా దీన్ని పూర్తిగా సాధిస్తారు.. కొన్ని గంటల పాటు సమాధి స్థితిలోకి వెళ్లిపోతారు.. ఇది శరీరాన్ని పూర్తిగా వారి స్వాధీనంలోకి తీసుకువస్తుంది. 6. **ఒక ప్రత్యేక జీవన శైలి...** మామూలు ప్రపంచానికి అర్థం కానిది.. మనకు.. అంటే సాధారణ ప్రజలు అవలంబించలేని జీవన విధానం అందుకే వారు కోరుకున్నట్లుగా ఉంటున్నారు. కోరుకున్నేళ్లు జీవిస్తున్నారు. కేవలం హిమాలయాల్లోనే కాదు.. ప్రపంచంలో అక్కడక్కడా, అడపా దడపా నూరేళ్ల పైచిలుకు జీవించిన వారి వివరాలు తెలుసుకున్నా ఇంచుమించు వాళ్ల లైఫ్‌లోనూ ఇలాంటి ఆసక్తికర కథనాలే కనిపిస్తాయి. హిమాలయాల్లో సిద్ధపురుషులు నియమిత జీవితం అసాధారణమైంది. మామూలు ప్రజలు కనీసం ఊహల్లోనైనా ఆలోచించలేనిది. వాళ్లు చాలా విచిత్రంగా వ్యవహరిస్తారు. కొందరు దిగంబరంగా ఉంటారు.. కొందరు స్మశానంలో తిరుగుతారు.. ఆహారం విషయంలో ఎలాంటి పట్టింపులు ఉండవు. దొరికింది తింటారు. దొరక్కపోతే మానుకుంటారు. పచ్చి ఆకులు తింటారు. పచ్చి మాంసమూ తింటారు. సాధువులంతా శాకాహారులే అనుకుంటే పొరపాటే.. నాగా సాధువులు అతి తీవ్రంగా ఉంటారు. మద్యం సేవిస్తారు. హుక్కా పీలుస్తారు. ఒళ్లంతా విభూతి రాసుకుని ఉంటారు. వీళ్లకు ఎలాంటి ఆహార నియమాలు ఉండవు. అలాగని ఇష్టం వచ్చిన సమయంలో ఇష్టం వచ్చినట్లుగా తినరు.. పరిమిత ఆహారాన్ని పరిమితంగా తీసుకుంటారు. నాగాలు కాకుండా మామూలు సాధువులైతే శాకాహారానికే ప్రిఫరెన్స ఇస్తారు. అన్నింటికీ మించి సాధువులు చేసే యోగ సాధన వారిని మృత్యుంజయులను చేస్తోంది. భారతీయ యోగ శాస్త్రంలో చెప్పిన అనేక విధానాలు, ఆసనాలు సాధు సంతుల నిత్యకృత్యాలు. యోగా ద్వారా మనిషి శరీరంలోని కుండలినీ శక్తిని చైతన్యం చేయవచ్చని ఇప్పటికే ప్రపంచం విశ్వసిస్తోంది.. ఈ యోగాను మన సాధువులు వేల ఏళ్ల నుంచి అనుసరిస్తున్నారు.

వారు చేసే యోగాను చూస్తే ఇది ఎలా సాధ్యమని ముక్కున వేలేసుకోక తప్పదు. ఉపాసన, సాధనల ద్వారా హిమాలయాల్లో సాధువులు ఇచ్ఛామరణాన్ని సాధించారు. దేవ్రా బాబా ఇందుకు ఒక్క ఉదాహరణే ఈయన్ను దర్శించుకోవటానికి ఆనాడు ఇందిరాగాంధే స్వయంగా వచ్చారు. ఈ సాధువులే కాదు. ప్రపంచంలో చాలా చోట్ల అక్కడక్కడా మనకు వందేళ్లకు పైగా జీవించిన వాళ్లు మనకు తారసపడతారు. బంగ్లాదేశ్‌లో 150 ఏళ్లు జీవించిన వ్యక్తి, చైనాలో అంతకంటే ఎక్కువ సంవత్సరాలు జీవించిన మనుషులను చూడవచ్చు. నియమిత పద్ధతిలో ప్రకృతి సహజసిద్ధమైన జీవిత విధానాన్ని అనుసరించే వాళ్లు కోరుకున్నన్ని రోజులు జీవించవచ్చు. సో బి పాజిటివ్ ఆబౌట్ యువర్ లైఫ్ అండ్ బిఏ పాజిటివ్ ఆటిట్యూడ్.. ట్రైటు లాంగ్‌లైఫ్ యువర్ సెల్ఫ మీ విల్ పవరే మిమ్మల్ని సుదీర్ఘకాలం ఆరోగ్యంగా ఉంచుతుందన్న వాస్తవాన్ని గ్రహించండి.

ముంపుమండలాల ఆశా కిరణం

- ఎమ్మెల్యే శిరీష దేవి

వి.ఆర్.పురం. ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): ముంపు మండలాలు కూనవరం, వి.ఆర్.పురం. ఏటపాక.చింతూరు. వీటికి ఇప్పటి ముద్దుపేర్లు ఈ మండలాలను ఇక్కడి ప్రజల భవిష్యత్‌ను పోలవరం ప్రాజెక్టుకు నిర్ధక్ష్యంగా బలి ఇస్తున్నావైనం కడుశోచనీయం. ఒకప్పుడు ఈ మండలాల్లో గిరిజన గిరిజనేతర జీవితాలు ఆహ్లాదరంగా ఆరోగ్యకరంగా వుండేది. ఇప్పుడు క్షణం క్షణం భయం భయంతో పరుగులు తీస్తున్నా నిర్వాసితులను చూస్తే గుండె బరువెక్కిపోతుంది. ఇక్కడి నిర్వశిత ప్రజల కోసం న్యాయం చేస్తమని ఎందరో ఎన్నో సందర్భాలలో మాటలు చెప్పారు కానీ వాటిని అమలు చేయడానికి కాసింత కూడా కృషి చేసిన వారు లేరని చెప్పవచ్చు అలాంటి సందర్భంలో 2024 ఎన్నికల్లో రంపచోడవరం నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా గెలుపొందిన ఎమ్మెల్యే శిరీష దేవి ముంపు మండలాల గురించి కడి నిర్వాసిత ప్రజల కష్టాల గురించి ముఖ్యమంత్రి ఇతర మంత్రుల ముందర శాసనసభలో చాలా స్పష్టంగా నా ముంపు మండలాల ప్రజలు అన్యాయం అయిపోతున్నారు. ప్రతి సంవత్సరం వరదలతో బాధలు పడలేకపోతున్నారు వారికి తక్షణమే మన ప్రభుత్వం సహాయం చేయాలని వారిని ఈ ముంపు గ్రామాలనుండి పరిహారం ఇచ్చి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. అసెంబ్లీలో కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధిగా కాకుండా ఏటువంటి బెదురు లేకుండా తన నియోజకవర్గంలో మెజారిటీ సమస్యగా ప్రభుత్వం దృష్టికి అసెంబ్లీలో తీసుకెళ్లారు. ఒక విధంగా ఈ ముంపు మండలాలకు వీటి సమస్యకు తీర్చగలిగే ఆశాకిరణంగా శిరీష దేని చెప్పుకోవచ్చు. ఇక్కడ సమస్య పునరావాసం గురించి ఆర్థిక పరిహారం గురించి ప్రభుత్వ పెద్దలందరికీ తెలుసు కానీ ఏదో చేస్తారను కున్న కొత్త నాయకుడు కూడా ముంపు వాసుల గురించి మాట్లాడగలగి కూడా ఊరుకున్న నేపద్యంలో ఒక కొత్తగా ఎన్నికైన గిరిజన ఆడపడుచు ఎమ్మెల్యే శిరీష దేవి తన గొంతులో నిర్వాసితుల కష్టాలు అసెంబ్లీలో వెలిగెత్తి చాటి ముంపుగ్రామాల ప్రజలలో ఆశలు నింపేరు. మునుముందు ఈ ముప్పు గ్రామాల ప్రజలను సమస్యలు పై ప్రభుత్వం నుండి సానుకూల పరిమాణం ఏర్పడే వరకు తన కృషిని ఇలాగే కొనసాగించాలని ముంపు మండలాల ప్రజలు కోరుకుంటున్నారు. నూతన రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ముగ్గురు ఎమ్మెల్యేలుగా గెలిచిన నిర్వాసిత ప్రజల గురించి ఇలా బహిరంగంగా మాట్లాడిన ప్రజా ప్రతినిధిగా శిరీష శిరీషా దేవిని అభినందించవచ్చు. ఇంతటితో ఈ ప్రయత్నం ఆపకుండా ముంపు మండలాల ప్రజలకు పరిహారం పునరావాసం తన ఐదేళ్ల అధికారంలో సాధించి భవిష్యత్తులో మళ్లీ ఈ నియోజకవర్గ ప్రతినిధిగా రావాలని కోరుకుంటున్నారు. ముంపు గ్రామాల ప్రజలు. కొద్ది కాలంలోనే నిర్వాసితుల బాధలు అర్థం చేసుకుని వారికి న్యాయం చేయడానికి కృషి చేస్తానని పలు సందర్భలలో ఆవిడ చెప్పడం అభినందించదగ్గ విషయం ఇంతటితో ఆపకుండా పలుమార్లు ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తీసుకెళ్లి ఇక్కడి వారికి అన్ని విధాల న్యాయం జరిగేటట్టు ఎమ్మె ల్యే చేయాలి అప్పు డు నిర్వాసితులు బ్రతుకుల్లో వెలుగులు నింపిన ఎమ్మెల్యేగా ఆవిడ చిరస్థాయిగా నిర్వాసితుల గుండెల్లో నిలిచిపోతారు. స్థానిక ప్రజా ప్రతినిధిగా ఆవిడ ముంపు మండలాల ప్రజలకు న్యాయం జరిగేటట్టు కృషి చేస్తా రని ముంపు మండలాల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. మొన్నటి 37 గ్రామాల కు నోటిఫికేషన్ ఇచ్చిన వాటికైనా ముందుగా పరిహారం అందేటట్టు చూడగలిగితే ఆవిడ హయాంలో ఆదిలోనే ఒక మంచి కార్యక్రమం చేసిన వారిగా ఎమ్మెల్యేని చెప్పుకోవచ్చు. దేవి పట్నం మండలంలోని ఆర్.అండ్.ఆర్. కొందరికి గత కొన్నేళ్లుగా రాక బోరు మంటున్న నిర్వాసితుల సమస్య పరిష్కారానికి అధికారులతో మాట్లాడి వారి కుటుంబాలకు పరిహారం ఇప్పించాలి. ఎందరో నాయకులు వస్తారు పోతారు. కొందరే ప్రజలకు అందుబాటులో ఉంటూ.. వారి కష్టాలు నష్టలు పంచుకొంటూ వారి హృదయలలో నిలచిపోతారు. శిరీష దేవి కూడా ఆ కోవకు చెందిన ప్రజా నాయకులుగా నిలచిపోవాలని ఆశిద్దాం.

సికెల్ సెల్ ఎనీమియా నివారణ సాధ్యమే..

వి.ఆర్.పురం,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక):అవగాహనతోటే సికిల్ సెల్ అనేమియా నివారణ సాధ్యమవుతుందని రేఖపల్లి ప్రాథమిక వైద్య అధికారి అనిల్ అన్నారు. శనివారం రేఖపల్లి ప్రధాన కూడలిలో నిర్వహించిన కళా జాతరలో సికిల్ సెల్ ఎనీమియా గురించి గ్రామస్తులకు గిరిజన విద్యార్థినిలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధి అంటువ్యాధి కాదని, ఒక వ్యక్తి నుండి ఒక వ్యక్తికి గాలి, నీరు, చర్మములైన వాటి ద్వారా రాదని ఆహార అలవాట్లు వల్ల సంభవించదని జన్యుపరంగా తల్లిదండ్రుల నుండి మాత్రమే సంక్రమిస్తుందని అన్నారు. చికెన్ సెల్ వ్యాధి రక్తహీనతను 2023 బడ్జెట్ వద్ద ఏర్పాటు చేసి 2047 నాటికి నిర్మూలించే మిషన్‌ను ప్రకటించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో జీరో నుండి 45 ఏళ్ల మధ్య వయస్సున్న జనాభాకు అవగాహన కల్పించడం సార్వత్రిక నిర్ధారణ పరీక్షలు కౌన్సిలింగ్ ద్వారా ఈ వ్యాధిని అరికట్టడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి వారసత్వంగా వచ్చిన ఎర్ర రక్త కణాల రుగ్మతల సమూహం అని రక్తములో హిమోగ్లోబిన్ ఉత్పత్తికి కారణమయ్యే జన్యువులు లోపబూయిష్టంగా మారతాయని. ఆక్సిజన్ శాతం తక్కువగా ఉన్న ప్రాంతాలలో హిమోగ్లోవిన్ కొడవలి కణాలుగా మారి తద్వారా ఏ భాగంలోనైనా కణజాలం, అవయవ వైకల్యానికి దారితీస్తుందని తెలియజేశారు. కొడవలి ఆకారంలో కణాలు మారడం వలన రక్తహీనత పరిస్థితులకు దారితీస్తుందని జన్యుల లోపం వలన దీనిని సికిల్ సెల్ ఎనిమియా అనే పిలవబడే తీవ్రమైన వ్యాధికి దారితీస్తుంది అని వివరించారు. ఈ వ్యాధి వచ్చిన వారిలో రక్తహీనత కళ్ళు పసుపు రంగులోకి మారడం తీవ్రమైన ఒళ్ళు నొప్పులు కలిగి ఉండడం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అలసట తరచుగా వచ్చే అంటూ వ్యాధులు, గర్భధారణ సమయంలో సమస్యలు అవయవ నష్టం అనగా వైకల్యం కలగవచ్చని తెలియజేశారు. ఈ వ్యాధి లక్షణాలు వచ్చినప్పుడు క్రమం తప్పకుండా వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని తరచూ నీళ్లు తాగుతూ ఉండాలని, సమతుల ఆహారం, పౌష్టికాహారం తీసుకోవాలని విపరీతమైన వాతావరణ పరిస్థితిలకు ఎదురు కాకుండా జాగ్రత్త తీసుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలి ఏర్పాటు చేసుకోవాలని ఎత్తైన ప్రదేశాలకు వెళ్లకూడదని తెలియజేశారు. ఈ వ్యాధిని నిర్ధారించడానికి ఎలక్ట్రోఫోరోసిస్ అనే రక్తపరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారించవచ్చని ఎవరైనా అనుమానితులు ఉన్నట్లయితే ఈ పరీక్ష చేయించుకుని చికిత్స పొందినట్లయితే ఈ వ్యాధిని నివారించడం ద్వారా వారి జీవనశైలి మెరుగుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది, కళాజాతర కళాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యనికి భద్రత

-ముమ్మరంగా పారిశుధ్య పనులు

-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-జనసేన సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ

కూనవరం,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): ఇటీవల ఎడతెరిపిలేని వర్షాలు గోదావరి వరదలు నేపథ్యంలో కూనవరం మేజర్ పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మలేరియా డెంగీ తదితర వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకో వాలని కూనవరం మేజర్ పంచాయతీ జనసేన సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ పంచాయతీ సెక్రటరీ సురేష్ అన్నారు. వాతావరణంలో మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరి యా డెంగ్యూ టైఫాయిడ్ చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విష జ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. కాగా కూనవరం టేకుల బోరు గ్రామాలలో కంచె చెట్లు చెత్తాచెదారం తొలగించేలా చర్యలు తీసుకున్నారు. తాగునీరు సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. చెత్త కుప్పల వద్ద వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నారు. పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా చేయిస్తామని కూనవరం సర్పంచ్ సెక్రటరీ సురేష్ అన్నారు.

ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఎం.కన్నపరాజు నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన ఏలూరు రేంజ్ ఐజీ జివిజి అశోక్ కుమార్

ఎటపాక, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): అల్లూరి సీతారామరాజు చింతూరు సబ్ డివిజన్ పోలీస్ పరిధిలోని ఎటపాక పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఎం.కన్నపరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఏలూరు రేంజ్ ఐజీ జివిజి అశోక్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఇంటిలిజెన్స్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న కన్నపరాజు ఎటపాకకు బదిలీ అయ్యారు. కాగా ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో భాద్యతలు స్వీకరించనున్నారు.

కంబాల శ్రీనివాసరావు సేవలు అభినందనీయం

- గోకవరం ప్రెస్ క్లబ్ నాయకులు ప్రశంస

గోకవరం, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక):విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సేవలు అభినందనీయమని గోకవరం ప్రెస్ క్లబ్ నాయకులు ప్రశంసించారు. గోకవరంలో శనివారం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రౌతు పండు, కర్రి శివరామకృష్ణ ఆధ్వర్యంలో సభ్యులు, నాయకులు కంబాల శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి ఆయన చేస్తున్న సేవలను అభినందించారు. కేవలం ఆధ్యాత్మికంగానే కాకుండా కులం, మత, వర్గ బేధం లేకుండా పేద, నిరుపేద వర్గాలకు అందించే సహాయ, సహకార కార్యక్రమాలను, సామాజిక సేవా కార్యక్రమాలను వారు ప్రశంసించారు. మరిన్ని మెరుగైన సేవలు అందించాలని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ పాలకవర్గ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

తహసిల్దార్, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌లకు శుభాకాంక్షలు

మర్యాదపూర్వకంగా కలిసిన గోకవరం ప్రెస్‌క్లబ్

గోకవరం, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక):గోకవరం నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన వై.సరస్వతి, నూతన పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వి.నాగ వెంకట పవన్ కుమార్ లను గోకవరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మీడియా శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోకవరం మండలానికి చెందిన మీడియా సభ్యులు ఆయా అధికారులను పరిచయం చేసుకున్నారు. ముందుగా తహసిల్దార్ సరస్వతిని, అనంతరం గోకవరం ఎస్సై పవన్ కుమార్‌ను కలిసి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రౌతు పండు, కర్రి శివరామకృష్ణ ఆధ్వర్యంలో మీడియా సత్కరించారు. మీడియా సేవలు అధికారులు ఉపయోగించుకోవాలని, సకాలంలో సమాచారం అందించి సహకరించాలని మీడియా అధికారులను కోరారు. ఈ సందర్భంగా తహసిల్దార్, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో మీడియా అందరి సహకారం కూడా అవసరమని, మెరుగైన సేవలు అందించడం కోసం మీడియా సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

గోకవరం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ అంబటి రజిని పాల్గొన్నారు. రెవిన్యూ, పోలీస్ కార్యాలయాల్లో పరిచయ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ పాలకవర్గం, ప్రెస్‌క్లబ్‌సభ్యులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన ఎస్.వి.అర్.అధినేత నాగేశ్వరరావు

కె.కోటపాడు, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక):స్థానిక వర్తకులు పలువురు జనసేన పార్టీలో చేరారు. మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు కుంచా అంజిబాబు, ఉగ్గిన త్రినాథ్ సమక్షంలో జనసేన పార్టీ మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి రాయపరెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో శనివారం చేరిన వారిలో కె.కోటపాడు ఎస్.వి.ఆర్ షాపింగ్ మాల్ అధినేత గోపి నాగేశ్వరావు, శ్రీ సెల్ పాయింట్ అధినేత గోరస రాజేష్, వి.ఎస్.అర్.టైర్స్ అధినేత వేగి ప్రకాష్, దొడ్డి మహేష్, జాగరపు గౌరినాయుడు తదితరులు ఉన్నారు. కృష్ణ వీరికి జనసేన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానం పలికారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ జనసేన చీఫ్, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ క్రమశిక్షణకు లోబడి పనిచేయాలని కోరారు. అటు ప్రజలకు సేవచేస్తూ ఇటు పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయాలని అన్నారు.జనసేన మండల నాయకులు అంజిబాబు, త్రినాథ్ మాట్లాడుతూ అందరం సమన్వయంతో పని చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండలం జనసేన సీనియర్ నాయకులు దాసరి అచ్యుతరావు, గుమ్మాల అప్పలనాయుడు, ఈ మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాజి నారాయణమూర్తి (నాని),వేగి శివాజీ, చింతల శ్రీను, బొడ్డు శ్రీను పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

అంబేద్కర్ స్మృతివనంపై దాడిని ఖండించిన మాలమహానాడు నేతలు...

వేపాడ,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక):మండల మాలమహానాడు, ఆద్వర్యంలో మండల కేంద్రం వేపాడలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి శనివారం పాలాభిషేకం చేశారు.విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనంపై కొంత మంది దుండగులు దాడికి పాల్పడడం, విగ్రహంపై దాడి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల మాలమహానాడు అధ్యక్షుడు దేబార్కి కిరణ్ మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం భావితరాలకు స్పూర్తిగా దిక్సూచిగా గత ప్రభుత్వం ఏర్పాటు చేస్తే దుండగులు దాడి చేసి ధ్వంసం చేయడం అమానుషమన్నారు. అంబేద్కర్ ఏ కులానికి, మతానికి సంబంధించిన వ్యక్తి కాదని అటువంటి మహనీయుని విగ్రహం కూల్చడానికి ప్రయత్నిస్తే చరిత్ర క్షమించదన్నారు. అంబేద్కరిస్టులు, ప్రజాస్వామ్యవాదులు, దళిత సంఘాల నేతలు ఇటువంటి దుశ్చర్యలను ఖండించాలని కిరణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మాల మహానాడు నేతలు కొరుపోలు గంగరాజు, కడారి అప్పారావు, దేబార్కి రవి, చెలికాని బంగారయ్య, దేబార్కి ఆనంద్, గాడి అప్పారావు, పార్దన స్వామినాయుడు, కుదర చైతన్య తదితరులు పాల్గొన్నారు.

చెక్కు చెదరని జ్ఞాపకం

జస్టిస్ దుర్గాప్రసాదరావు చేతులమీదుగా అందుకున్న బహుమతి

నాటి జ్ఞాపకాన్ని నెమరు వేసుకున్న కార్టూనిస్ట్ ప్రేమా మాస్టారు





వేపాడ, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక):ఏపీ హైకోర్టు జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు ఆదివారం నాడు పదవీ విరమణ చేస్తున్న శుభతరుణాన్ని వేదికగా చేసుకుని నియోజకవర్గంలోని కే.టీ.వి మండలం కంటకాపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రముఖ కార్టూనిస్ట్ ప్రేమా రామ చంద్రరావు మాస్టారు ఆయనతో తనకు గల చెక్కు చెదరని తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. జస్టిస్‌గా తన వృత్తి జీవితంలో 16వేలకు పైగా కేసులను పరిష్కరించిన దుర్గా ప్రసాదరావు చేతుల మీదుగా బహుమతిని అందుకున్న అదృష్టం ఒక తీపి జ్ఞాపకంగా మిగిలి ఉండడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గతంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం వారు తెలుగు భాషా సంస్కృతి అనే అంశంపై అంతర్జాతీయ కార్టూన్ పోటీ నిర్వహించగా అత్యుత్తమ కార్టూన్ విభాగంలో వచ్చిన బహుమతిని జస్టిస్ దుర్గా ప్రసాదరావు చేతుల మీదుగా బహుమతిని అందుకున్న అనుభూతి నేటికి తీపి జ్ఞాపకమేనని ప్రముఖ కార్టూనిస్ట్, ఉపాధ్యాయులు ప్రేమా రామచంద్రరావు పేర్కొన్నారు.

రసాయనిక ఎరువుల వాడకాన్ని రైతులు తగ్గించాలి

డీసీసీబీ మాజీ చైర్మన్ వేచలపు వెంకట చినరాము నాయుడు

వేపాడ, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక):సకాలంలో వర్షాలు పడని కారణంగా రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని డీసీసీబీ మాజీ చైర్మన్ వేచలపు వెంకట చినరాము నాయుడు అన్నారు. మండలంలోని నీలకంఠరాజపురం సచివాలయంలో శనివారం రైతులకు 87యూరియా ఎరువుల బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా చోట్ల వర్షాలు అరకొరగా పడగా అష్టకష్టాలు పడి వరి నాట్లు వేసిన రైతులు పుష్కలంగా మళ్లీ వర్షాలు పడితేనే ఎరువులు వేయాలని సూచించారు. వర్షాలు పుష్కలంగా పడకపోవడంతో చెరువులు కూడా పూర్తిగా నిండలేదన్నారు. ఈ విషయాలను రైతులు దృష్టిలో పెట్టుకొని ఎరువుల వాడకం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు గొటివాడ దేవి, కండిపల్లి పెద నాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు వేచలపు జగ్గిబాబు, పిఏసిఎస్ డైరెక్టర్ వేచలపు నానిబాబు, రైతు భరోసా కేంద్రం విఏఏ ప్రసాద్, వెంకటరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోళ్ల సహకారంతో స్కూళ్లను అభివృద్ధి చేస్తాం

కేజీపూడిలోని నాలుగు స్కూళ్ల చైర్మన్లు స్పష్టీకరణ

వేపాడ, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావుల సహకారంతో కొండగంగుబూడి పంచాయతీలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని గిరిజన ఆశ్రమ పాఠశాల ఎస్ ఎంసీ చైర్మన్ సింహాద్రప్పుడు, కేజీ పూడి, బంగారయ్య పేట, ఎస్.కోట సీతారాంపురం ప్రాథమిక పాఠశాలల చైర్మన్లు గలారి గంగరాజు,గూనపాటి రాంబాబు,ఆతవ సంతోష్ తదితరులు స్పష్టం చేశారు. శనివారం గ్రామ మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో అసంపూర్తిగా నిలిపివేసిన ప్రహరీ గోడ నిర్మాణం, బంగారయ్యపేటలోని పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో కొత్త భవనం నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయించడం,ఎస్.కోట సీతారాంపురం, కే.జీ పూడి స్కూళ్ళలో స్లాబ్ పెచ్చులు ఊడిపోవడం, ప్రహరీ గోడ నిర్మాణం వంటి సమస్యలను ఎమ్మెల్యే కోళ్ళ దృష్టికి తీసుకు వెళ్ళి నిధులు మంజూరు చేయాలని కోరతామన్నారు. అలాగే ఉపాధ్యాయులు సకాలంలో స్కూళ్లకు వచ్చి విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే విధంగా కూడా కృషి చేస్తామన్నారు. అలాగే విద్యార్థులందరికీ పౌష్టికాహారం సక్రమంగా అందేలా చూస్తామన్నారు. మాపై ఎంతో విశ్వాసం ఉంచి స్కూలు యాజమాన్య కమిటీ చైర్మన్లుగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.

గాదరాడ వరకు సూరంపాలెం సాగునీరు

32 కోట్ల రూపాయలతో కెనాల్ నిర్మాణం

ఈప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు- ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం - జనవాణి సభలలో ఎమ్మెల్యే బత్తుల

కోరుకొండ, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక) : సూరంపాలెం రిజర్వాయర్ సాగునీరు కోరుకొండ మండలం గాదరాడ వరకు అందించేందుకు 32 కోట్ల రూపాయలతో కెనాల్ రజనీకరణకు ఆధునీకరణకు చర్యలు తీసుకోబోతున్నట్లు రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరా మకృష్ణ వెల్లడించారు. కోరుకొండ మండలం రాజవరం, కనుపూరు, గాదరాడ, నరసాపురం తదితర గ్రామాలలో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే బలరామకృష్ణ జనవాణి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందని బలరామకృష్ణ వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉండి ప్రజలకు మేలు జరిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు సమస్యలు ఉన్నప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఈ ప్రాంతంలో పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకు న్నామని వివరించారు. ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు అందజేస్తామని తెలియజేశారు. ఎన్డీఏ ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణం కోసం గ్రామాలలో మూడు సెంట్లు మంజూరు చేస్తుందని తెలియజేశారు. పారిశ్రామికంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. సిసి రోడ్లు, సిసి డ్రైన్లు నిర్మాణం చేపడతామని తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి, తాను, బిజెపి నాయకులతో కలిసి కార్యక్రమం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, భారతీయ జనతా పార్టీ నాయకులు సంయుక్తంగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అదే మాదిరిగా గ్రామాల్లో కూడా ఎన్డీఏ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు.

ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నా సేన నా వంతు జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్నచౌదరి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి శివరాం, మండల జనసేన పార్టీ కన్వీనర్ అడ్డాల శ్రీనివాస్, కో కన్వీనర్ ముక్క రాంబాబు,అడపా శ్రీనివాస్, మండల పరిషత్ పరిపాలనాధికారి పుణ్యమూర్తుల కృష్ణమూర్తి, కనుపూరు గ్రామ సర్పంచ్ కరణం రమణ పంచాయతీ కార్యదర్శి బి దుర్గ భవాని, ఉద్యానవన శాఖ కె కళ్యాణ్, వీఆర్వో జైన్ సాహెబ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొబ్బర వీరబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు అడపా ప్రదీప్, ముండ్రు శ్రీనివాస్, వెలిసేటి సుబ్రహ్మణ్యం, గుబ్బల వెంకటరమణ, పట్నాల సూరిబాబు, సీతల లక్ష్మణరావు, ముచ్చి రాంబాబు, అన్నం చల్లారావు, కరణం నరసింహమూర్తి, ఇందల పెద్దకాపు, ఆయా గ్రామాల తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రిలకు కృతజ్ఞతలు తెలియజేసిన సర్పంచులు

అయినవిల్లి,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక) :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం సర్పంచ్ల సమైక్య అధ్యక్షురాలు వార జయ సావిత్రి లక్ష్మీ నరసింహా రామ్ అధ్యక్షతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ మరియు రూరల్ మంత్రి పవన్ కళ్యాణ్ ,విద్యాశాఖ మంత్రి లోకేష్ లకు స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలకు గ్రామపంచాయతీ లు ఘనంగా చేసుకొనుటకు నిధులు పెంచిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేయుటకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వము పంచాయతీరాజ్ వ్యవస్థను ఆంధ్రప్రదేశ్లో భ్రష్టు పట్టించినారని, నిధులను పక్కదారి పట్టించి గ్రామాభివృద్ధి లేకుండా, సర్పంచులకు హక్కులు లేకుండా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి పంచాయతీరాజ్ వ్యవస్థకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సర్వనాశనం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసినారని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థానిక సంస్థలను బలోపేతం చేయుటకు దృష్టి పెట్టినారని, మొదటిసారిగా ఉపాధి హామీ పథకం లో కేంద్రం నుంచి రావాల్సిన వాటాను నేరుగా కూలీల ఎకౌంట్లోనే వేసేలా మరియు గ్రామ పంచాయతీలకు జాతి ఉపాధి హామీ పథకంలో మ్యాచింగ్ గ్రాండ్ చేసి అభివృద్ధి పథంగా నడిపించుటకు ఎన్నో మంచి నిర్ణయాలు తీసుకోవడం జరిగినదని, అదేవిధంగా ఉపముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీలకు నిధులు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారని ,అలాగే ఆగస్టు 15వ తేదీనచేయవలసిన పనులపై కీలక సూచనలు చేసినారని, పంద్రాగస్టు వేడుకలు నిర్వ హణ కోసం మైనర్ గ్రామ పంచాయతీలకు నిధులను రూ .100 నుంచి రూ .10, 000 వేలు, మేజర్ గ్రామ పంచాయతీలకు రూ 250 రూపా యలు నుంచి రూ. 25000 లకు పెంచినట్లు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చెప్పినారని, అలాగే రిపబ్లిక్ వేడుకలకు కూడా ఇదే తరహాలో నిర్వహణ కోసం నిధులు కేటాయిస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేసినారని తెలిపినారు. ఆగస్టు 15న పాఠశాలలో వ్యాసరచన ,క్విజ్ పోటీలను నిర్వహించాలని ,అలాగే క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేసి జాతీయ దినోత్సవం అయిన ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం వేడుకగా నిర్వహించాలని చెప్పినారని , ఈ సందర్భంగా ప్లాస్టిక్ జెండాలను తిరస్కరించి క్లాత్ తో చేసిన జెండాలు ఉపయోగించాలని, అదేవిధంగా పారిశుధ్యం పై మహాత్మా గాంధీ చెప్పిన మాటలను విద్యార్థినీ విద్యార్థులు చే ప్రమాణం చేయించాలని తెలిపినారని, 34 ఏళ్ల తరువాత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు నిధులు అధిక స్థాయిలో కేటాయించిన కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలో గల 13326 గ్రామ పంచాయతీల సర్పంచులతరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సమైక్య అధ్యక్షురాలు వారజయ సావిత్రి లక్ష్మీనరసింహా రామ్ ,రాష్ట్ర సర్పంచుల సమైక్య కార్యదర్శి సలాది బుచ్చిరాజు, రాష్ట్ర సర్పంచుల యాక్టివ్ సభ్యులు బొబ్బ ప్రభాస్ ,కాకర శ్రీనివాస్ రావు, మేడిదప్రసాద్ ,సర్పంచులు కాశి వీర వెంకట సత్యనారాయణ, బొబ్బిలి వెంకటలక్ష్మి అయ్యప్ప, కుసుమ మంగేశ్వర్ ఇతర గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

గంజాయి బైక్ రేసింగ్ లపైన ఉక్కుపాదం మోపటంలో ఎస్పి ఎస్. సతీష్ కుమార్ కృషి అభినందనీయం

తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ



గుంటూరు,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): గంజాయి మత్తు పదార్థాల వినియోగం విచ్చలవిడి బైక్ రేసింగ్ లపైన ఉక్కుపాదం మోపటంలో గుంటూరు ఎస్పి ఎస్. సతీష్ కుమార్ కృషి అభినందనీయమని ఈవ్ టీసింగ్ ర్యాగింగ్ అణిచివేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని గుంటూరు జిల్లా ఎస్పి సతీష్ కుమార్ ని జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ కోరారు. గుంటూరు జిల్లా నూతన ఎస్పిగా పోయిన నెలలో బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పి ఎస్. సతీష్ కుమార్ ని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఇటీవల కాలంలో గంజాయి మత్తుపదార్థాల వినియోగంతో పాటు విచ్చలవిడి బైక్ రేసింగ్ లపైన ఉక్కుపాదం మోపేందుకు తీసుకుంటున్న చర్యలను అభినందించారు. గత ప్రభుత్వం హయాంలో గుంటూరు నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల గంజాయి అక్రమ రవాణా వినియోగం చాపకింద నీరులాగా విచ్చలవిడిగా జరిగేదని తద్వారా రాష్ డ్రైవింగ్ బైక్ రేసింగ్ తో పాటు మత్తులో మహిళల పైన అఘాయిత్యాలు రోడ్డు ప్రమాదాలు నిత్యం జరగటంతో క్రైమ్ రేట్ పెరిగిపోయింది అని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలు అభద్రతాభావం నుండి ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల గుంటూరు పశ్చిమ శాసన సభ్యురాలు గళ్ళా మాధవి కూడ ఎస్పి ని కలిసి గంజాయి వినియోగాన్ని రూపుమాపి అసాంఘిక శక్తుల పైన ఉక్కుపాదం మోపాలని కోరిన పరిసితుల్లో ఇటీవల జిల్లా పోలీసు ఏంత్రాంగం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని గతంలో విద్యాసంస్థలో విద్యార్థులకు గంజాయి సప్లై చేసిన డీలర్లను గుర్తించి నార్కోటిక్ కేసులతో పాటు పి.డి యాక్టులు పెట్టి జిల్లా బహిష్కరణ చేయాలనీ కోరారు.

పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

సంతమాగులూరు ఆగస్టు10 (ఆంధ్రపత్రిక): మండల పరిధిలోని ఏల్చూరు గ్రామంలో పేకాట ఆడుతున్నట్టు సమాచారం రావడంతో సంతమాగులూరు ఎస్సై సురేష్ తన సిబ్బందితో దాడులు నిర్వహి ంచాడు. ఈ దాడిలో పేకాట ఆడుతూ ఏనిమిది మందిని పట్టుబట్టారు. వారి నుండి 23,023 రూపాయలను స్వాధీనం చేసుకు న్నారు. మండలంలో ఎక్కడైనా పేకాతాడితే కఠిన చర్యలు తీసుకుంటానని ఎస్సై సురేష్ హెచ్చరించాడు.

వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన జనసేన అధికార ప్రతినిధి

సంతమాగులూరు ,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): మండలంలోని కామేపల్లి గ్రామంలో జనసేన నాయకుడు సన్నెబోయిన గోపికృష్ణ వివాహానికి హాజరైన జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ.వివాహం అనంతరం మండల నాయకులతో కార్యకర్తలతో పార్టీ బలోపేతం గురించి అడిగి తెలుసుకున్నారు.ఆమె వెంట, జిల్లా జాయింట్ సెక్రెటరీ చల్లా వెంకట కృష్ణారావు, మండల నాయకులు, వెంగలశెట్టి సీతయ్య, ఖాదర్ బాషా, రామయ్య, అడపాల సాయి, యన్నం నాగేశ్వరరావు మరియు కార్యకర్తలు ఉన్నారు.

పేద మహిళకు కుట్టు మిషన్ వితరణ

అద్దంకి,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో రోటరీ పూర్వ అధ్యక్షులు హాజీ సయ్యద్ మౌలాలి పుట్టినరోజు సందర్భంగా స్థానిక రోటరీ కార్యాలయంలో మౌలాలి సౌజన్యముతో పేద మహిళ దాసరి ఉమాగౌరీ కి కుట్టు మిషన్ అందజేయడం జరిగినది ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా అనవసరమైన ఆడంబరాలతో డబ్బు వృథా చేయకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసి ఒక పేద కుటుంబ పోషణకు అండగా నిలిచి ఆదర్శ ప్రాయుడైనాడని మౌలాలిని అభినందించారు.వక్తలు మాట్లాడుతూ మౌలాలి సామాన్యస్థితి నుండి ఉన్నత స్థాయికి ఎదిగి కూడా వినమ్రంగా అందరిని గౌరవించే గొప్ప వ్యక్తి అని రాష్ట్ర ప్రభుత్వం నుండి శ్రామిక రత్న అవార్డు అందుకున్న వ్యక్తని అద్దంకిలో ఏ మంచికార్యక్రమానికైనా సహాయము అందించే మంచి మనిషని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళీసుధాకరరావు సహాయక గవర్నర్ మహమ్మద్ రఫీ చిన్ని మురళీకృష్ణ డాక్టర్ ఉబ్బా దేవపాలన విద్వాన్ జ్యోతి చంద్రమౌళి పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి ఆంజనేయులు హరి ప్రసాద్ సుబ్రహ్మణ్యం శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొని మౌలాలి కి అభినందనలు తెలిపారు మిషన్ అందుకున్న ఉమాగౌరి మాట్లాడుతూ తనకు మిషన్ అందించి తమ కుటుంబ ఉపాధికి తోడ్పడిన మౌలాలి కి రోటరీ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపినారు.

బొల్లాపల్లి మండలం తహసీల్దార్‌గా సుధాకర్

బొల్లాపల్లి ,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): మండలం తహసిల్దార్ గా ఏ. సుధాకర్ బాధ్యతలు చేపట్టారు. సుధాకర్ గతంలో నూజండ్ల మండలం డిప్యూటీ తహసీల్దార్‌గా, ఈపూరు మండలం తహసిల్దార్ గా విధులు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రకాశం జిల్లా కు బదిలీ అయ్యారు, ఎన్నికల అనంతరం జరిగిన సాధారణ బదిలీల్లో సుధాకర్ ను బొల్లాపల్లి తహసీల్దార్ గా నియమిస్తూ కలెక్టర్ అరుణ్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు... ఈ నేపథ్యంలో బాధ్యతలు చేపట్టిన సుధాకర్ ను విఆర్ఓ లు, కార్యాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి, పుష్పగుచ్చాలు ఇచ్చి దుశ్శాలవాలతో సత్కరించారు...బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో తోడ్పాటునిస్తాయి

రెవిన్యూ, పోలీసు , ఆర్ ఎం సీ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన మంత్రి దుర్గేష్..

రాజమహేంద్రవరం, ఆగస్టు 10(ఆంధ్రపత్రిక): యువతలో క్రమశిక్షణ మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో తోడ్పాటునిస్తాయని , అదే విధంగా ఉద్యోగుల్లో ఒత్తిడిని జయించే విధంగా క్రీడలు దోహదం చేస్తాయని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ గ్రౌండ్ లో రెవెన్యూ, పోలీస్, పురపాలక శాఖ ల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ యువత నిర్మాణాత్మకమైన కార్యక్రమాల్లో పాల్గొంటూ క్రమశిక్షణతో జీవితాన్ని ఆచరణ సాధ్యమయ్యేలా మలుచుకోవాలన్నారు. బాలాజీ వారి సహచర మిత్రులు మంచి టోర్నమెంట్ ను పెట్టినందుకు వారిని అభినందిస్తున్నా నన్నారు. టోర్నమెంట్ నిర్వహణకు కార్పొరేట్, గవర్నమెంట్ సెక్టార్ పనిచేస్తున్న ఉద్యోగులు ఈ టోర్నమెంట్ నిర్వహణ ఖచ్చితమైన ప్రణాళికతోనే సాధ్యమైందన్నారు. తొలి నుంచి కవులకు కళాకారులతో పాటు క్రీడాకారులకు కూడా రాజమహేంద్రవరం అత్యంత ప్రాధాన్యతనిచ్చిందన్నారు . ఇక్కడి నుంచి అనేకమంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో పాల్గొని రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ టోర్నమెంట్ నిర్వహణకు పోలీసు శాఖ కూడా ముందుకు రావడం ముదావహం అన్నారు. యువత శారీరక దారుఢ్యం, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. ఆ దిశగా సాగుతున్న ఈ టోర్నమెంట్ కు నా వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలో స్టేడియం ఏర్పాటు చేయాలని మిత్రులు కోరడం జరిగిందన్నారు. దిశగా రాజమహేంద్రవరంలో 2027 పుష్కరాలు నాటికి రాజమహేంద్రవరంలో క్రీడ మైదానం ఏర్పాటుకు తనతో పాటు స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ వారి నేతృత్వంలో బృహత్తర కార్యాచరణతో ప్రణాళిక తో ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి తో చర్చించి ముందుకు వెళ్తామన్నారు. ఆధ్యాత్మిక పరమైన టూరిజమే కాకుండా ఈకో టూరిజం, పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక రంగంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి త్వరలో అమలు చేసే దిశగా ఆలోచన చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ బ్యాటింగ్ చేస్తూ క్రికెట్ టోర్నీ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎల్. చెంచి రెడ్డి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. నిత్యం వత్తిడిలో గ డిపే ఉద్యోగు లకి ఇటువంటి పోటీలు నిర్వహించాలని నిర్ణయించిన కలెక్టర్, ఎస్పి నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ టోర్నీ లో ఆయా శాఖల అధికారులు సిబ్బందికి యువ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

మంత్రి రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బత్తుల

రాజమహేంద్రవరం, ఆగస్టు 10(ఆంధ్రపత్రిక) : తూర్పు-గోదావరి జిల్లాలో ఇసుక సరఫరా సమస్యలపై సమీక్షా సమావేశం కార్యక్రమంలో పాల్గొనడానికి రాజమండ్రి విచ్చేసిన మైన్స్ మరియు జియాలజీ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర ని బత్తుల దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, తూర్పు గోదావరి జిల్లా ఎస్ పీ పి. నరసింహ కిషోర్ పాల్గొన్నారు.

యువ నాయకుడు మండలనేని చరణ్ తేజను సన్మానించిన బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గాదె వెంకటేశ్వరరావు

చిలకలూరిపేట, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): నాలుగో విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వెయ్యి పైగా సభ్యత్వాలు నమోదు చేయించిన చిలకలూరిపేట నియోజక వర్గ జనసేన పార్టీ యువ నాయకులు మండల్ నేని చరణ్ తేజ. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు చేతుల మీదగా మండల్ నేని చరణ్ తేజకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చెరువులో గుర్తుతెలియని వ్యక్తిమృతదేహం

కె.కోటపాడు,ఆగస్టు10(ఆంధ్రపత్రిక): మండలంలోని ఎ.కోడూరు గ్రామం శివారు జలగం బంద చెరువులో గుర్తుతెలియని ఒక పురుషుని మృతదేహంను గుర్తించామని ఎ.కోడూరు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ జె.రమేష్ శనివారం విలేకరులకు తెలిపారు. నీటిపై తేలియాడుతూ ఉబ్బిపోయి బోర్లాపడిఉన్న మృతదేహం సుమారు 35 నుండి 40 సంవత్సరాలమధ్య వయస్సుకల వ్యక్తిదని అయన తెలిపారు. తెలుపు, నలుపు రంగులో అడ్డుగీతలుకలిగిన టిషర్ట్, నీలంరంగు జీన్ ఫ్యాంట్ ధరించి ఉన్నవ్యక్తి మృతదేహం ఆచూకీ తెలిసిన ఎడల ఎ.కోడూరు పోలీస్ స్టేషన్ కు ఫోన్ నెంబర్: 9440904388 ద్వారా తెలియచేయాలని ఎస్.ఐ.రమేష్ కోరారు.

మొక్కల పెంపకం
మన సామాజిక బాధ్యత

జిల్లా కలెక్టర్ శివశంకర్

కడప ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామా జిక బాధ్యతతో పాటు వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ పిలుపునిచ్చారు. కడప కలెక్టర్ కార్యాలయంలో వనమహోత్సవం నిర్మాణ కార్యక్రమంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తమ వంతు బాధ్యతగా వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

ఈనెల 12వ తేదీన
గిరిజన నిరుద్యోగులకు జాబ్ మేళా

శ్రీకాళహస్తి, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): తిరుపతి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆదేశాలతో ఈ నెల 12వ తేదీ సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీపి పురుషుల డిగ్రీ కళాశాల నందు ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నారు. తిరుపతి జిల్లాలోని గిరిజనలు 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీనులై ఇంగ్లీష్ చదవడం, రాయిగల నైపుణ్యం కలిగి అర్హులైన గిరిజనుల కొరకు ఎస్.కె సేఫ్టీ వింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్, సికింద్రాబాద్ వారి సహకారంతో జాబ్ మేళా నిర్వహించిన పిదప సెలెక్ట్ అయిన గిరిజనులకు హైదరాబాద్, చెన్నై ప్రాంతాల్లో ఆమ్ జాన్ లిమిటెడ్ నందు పిక్కింగ్, ప్యాకింగ్, స్కానింగ్, లోడింగ్, అన్లోడింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి నెలకు 17వేల రూపాయలు జీతం కల్పించబడుతుంది. జాబ్ మేళాకు వెళ్లే గిరిజన నిరుద్యోగ యువతీ ,యువకులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలి. సర్టిఫికెట్స్ తో పాటు ఆధార్ కార్డ్ ,రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం ఫోటో మొదలైనవి తీసుకురావాలని తెలియజేశారు.

నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామిని
దర్శించుకున్న ఆలూరు ఎమ్మెల్యే

దేవనకొండ, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): దేవనకొండ మండల కేంద్రంలో బీసీ కాలనీలోనూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట శుక్రవారం ముగిసినందున ఆలూరు వైయస్సార్సీపి పార్టీ ఎమ్మెల్యే బూసిన వీరుపాక్షి ముఖ్యఅతిథిగా శనివారం పాల్గొన్నారు. ఆయనకు డ్రమ్స్ తో స్వాగతిస్తూ ఆహ్వానం పలికారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంకు చేరుకుని స్వామివారికి ప్రత్యేకపూజలు చేయించి దివ్య మంగళ హారతి తీసుకున్నారు. రైతులకు సకాలంలో వర్షాలు కురిపించి పాడి పంటలతో పంటలు పండి మంచి దిగుబడితో అధిక లాభాలు పొందాలని ప్రజలు ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరినట్లు తెలిపారు. అనంతరం బీసీ కాలనీలోని పెద్దలు యువకులు బూసినే వీరుపాక్షి ఎమ్మెల్యేకు ఆయన సోదరుడు భూసినే శ్రీరాములకు దుశ్యాలువలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని యువకులుతదితరులు పాల్గొన్నారు.

కోసిగి సిఐ మంజునాథ్‌ని మర్యాదపూర్వకంగా
కలిసిన పి.మురళీ మోహన్ రెడ్డి

కర్నూలు, ఆగస్టు 10(ఆంధ్రపత్రిక): కోసిగి సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బిఏ మంజునాథ్‌ని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం కోసిగి పోలీస్ సర్కిల్ కార్యాలయం నందు సిఐ మంజునాథ్‌ని యంపీపీ ఈరన్నతో కలిసి వైఎస్ఆర్ సీపీ కోసిగి మండల ఇంచార్జీ పి.మురళీ మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండ్ల గోవిందు తుమ్మిగనూరు ఈరన్న నేల కోసిగి సర్పంచ్ లక్ష్మన్న బాపురం అంజి గాంధీ నగర్ అంజినయ్య వార్డు మెంబర్ వీరారెడ్డి సాతనూరు విశ్వనాథ్ తుమ్మిగనూరు మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యుటిఎఫ్
ఆవిర్భావ దినోత్సవం

దుంబ్రిగుడ, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక) : మండల కేంద్రం సంత వలస ఎంపీపీ పాఠశాల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 50 సంవత్సరాల పూర్తి చేసుకోవడంతో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాన్ని శనివారం నిర్వహించారు. మండల అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ఆ సంఘం జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కే. రఘునాథ్ యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పోరాటంలో అధ్యయనం, అధ్యాపనం ,సామాజిక స్పృహ కలిగిన సంఘంగా లక్షకు పైగా సభ్యత్వాలు కలిగి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో అగ్రగామిగా ఉందన్నారు. ఉపాధ్యాయ జీతాలను స్కేల్స్, స్కేల్ అప్గ్రేడేషన్, పదవి విరమణ వయసు పెంపు, ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీం, నోషనల్ ఇంక్రిమెంట్, అప్రెంటిస్ విధానం రద్దు, ఆన్ ట్రైయిన్డ్ ఉపాధ్యాయుల సమస్య పరిష్కారం, సిపిఎస్ రద్దుపై, 117 జీవో రద్దుపై పోరాటం చేస్తూ అగ్రభాగాన నిలిచిందనీ చెప్పారు. ఎయిడెడ్ టీచర్లకు నేరుగా చెల్లింపు, గిరిజన ఉపాధ్యాయుల జీతభత్యాల సమస్య పరిష్కారం,మున్సిపల్ ఉపాధ్యాయుల అనేక సమస్యలు పరిష్కారం చేయటంలో యుటిఎఫ్ కీలక పాత్ర పోషించిందని చెప్పారు., ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కన్నయ్య ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఏపీ యుటిఎఫ్ కీలకపాత్ర పోషిస్తుందని, భవిష్యత్ తరాలకు కూడా యుటిఎఫ్ ఆదర్శంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎస్. బాలకృష్ణ మాట్లాడుతూ యుటిఎఫ్ ప్రధాన కర్తవ్యం ఉపాధ్యాయుల సర్వీసు కాపాడటం, పెన్షనర్ల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలలను కాపాడటం ముఖ్యమని ఇదే యుటిఎఫ్ ప్రధాన కర్తవ్యమన్నారు. స్థానిక మండలంలో 90 శాతం సభ్యత్వాలతో యుటిఎఫ్ అగ్రభాగాన ఉందని, మండల ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేస్తూ సమస్యను పరిష్కరిస్తుందని తెలియజేస్తూ వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి,లింగన్న,దుక్కు, మేఘనాథ్, శ్యాంసుందర్, కోశాధికారి యం మోహన్, సీనియర్ నాయకులు ఏం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

గత వైసిపి హయాంలో నోరులేని మూగజీవాలకు
నాసిరకం దాణా..

ఆల్ ఇండియా పేరు మోసిన కంపెనీ
దాణారద్దు... (లోకల్) నాసిరకం దాణా ముద్దు
ఐదేళ్ల వైసిపి హయాంలో గోమాతలకు
అందని నాణ్యమైన దాణా
300 .రూ విలువ చేయని బస్తా దాణాకు
1250.రూ చెల్లింపు
గోశాలలో టెండర్లన్నీ వైసిపికి చెందిన ఆ
నాయకుడివే
గత ఆలయ, కమిషనర్ కార్యాలయ
అధికారులు టెండర్ దారుడికి మద్దతు
గోశాలలో బక్క చిక్కుతున్న గోవులు
అధికార పార్టీ రావడంతో ఆలయంలో
ఒక్కొక్క బాగోతం వెలుగు చూస్తున్న వైనం



వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.... వైసీపీ పార్టీ అధికారంలోకి రాకముందు (ఐపీఎల్) ఇండియన్ పటాస్ లిమిటెడ్ ఆల్ ఇండియాలో పశువులకు నాణ్యమైన దాణా సరఫరా చేస్తున్నారు. మంచి పేరు గాంచిన ఆ కంపెనీలో ఓ ఐఏఎస్ కూడా బోర్డు మెంబర్ గా ఉన్నారు. గోమాతలకు కంపెనీ దాణా అందుతుండేది. అలాంటిది వైసీపీ పార్టీ అధికారంలోకి రాగానే కుంటి సాకులతో లోసుగులు చూపించి అతన్ని రద్దు చేయించి తమ పార్టీకి చెందిన నాయకుడుకు తక్కువ ధరకే గోశాలలో ఎండి గడ్డి ,పచ్చి గడ్డి, మెడిసిన్, తరకలు తవుడు అన్ని టెండర్లు దక్కించుకునే విధంగా చేసుకున్నారు. గోవులకు అందించే దాణా , మెడిసిన్స్ అన్ని నాసిరకమైన అందించి నాణ్యమైన వాటివి అందించినట్లుగా రికార్డులు నమోదు చేసుకోవడం దారుణమైన విషయం. వైసీపీకి చెందిన ఆ నాయకుడు మొదటిగా 1100 రూపాయలకి టెండర్ వేశాడు. టెండర్ వేసిన తర్వాత తక్కువ ధరకు తాను పశువుల దాణా సరఫరా చేయలేనని ఆలయ ఈవో సాగర్ బాబుకి లెటర్ రాసి ఇచ్చారు. అయితే ఆలయ ఈవో సాగర్ బాబుటెండర్ దారుడుఇచ్చిన డిడిని తీసుకోకుండా అతనికి తిరిగి 10 లక్షల డిడిని జప్తు చేయాల్సింది పోయి బ్యాగులపై ధరలు పెంచి తిరిగి అతనిని కొనసాగించడం శోచనీయం.మరోసారి ఆ టెండర్ దారుడు ఒక బస్తా పశువుల దాణా 1250 రూ. చొప్పున తిరిగి టెండర్ వేశారు. అతని టెండ ర్‌ను రద్దుచేసి బ్లాక్ లిస్టులో పెట్టాల్సింది పోయి ఆల య అధికారులు అతనికి అటెండర్‌ను అప్పజె ప్పడం జరిగింది. అధి కారులు కూడా ఆ టెండర్ దారుడి అనర్హు డు అని తెలిసిన ప్పటికీ అతని టెండర్‌ను రద్దు చేయాల్సింది పోయి అతని కే ఆలయ అధికారులు అప్పజె ప్పడం విడ్డూరంగా ఉంది. అతని టెండర్లకు మద్దతు పలుకుతూ వత్తాసు పలికారు. గోమాతలకు శ్రీకాళహస్తి పట్టణంలోని బాబు అగ్రహారం వద్ద నుండి పశువుల (లోకల్) గా నాసిరకం దాణా సరఫరా చేస్తున్నారు. కనీసం ఒక బస్తా 300 రూపాయలు కూడా విలువ చేయని ఈ నాసిరకం దాణా 1250.రూ లుకు బిల్లులు చేసుకున్నారు. అధికారులు కళ్ళు మూసుకుని టెండర్ దారుడికి బిల్లులు చెల్లిస్తూ శివయ్య సొమ్మును కాజేశారు.శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా అధికారం చేపట్టినాక మొదటిగా ఆలయంలో అవినీతి నిర్మూలిస్తూ, అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నారు. ఆలయంలో పాలనను గాడిలో పెడుతున్నారు. ఆలయంలో గత ఐదు సంవత్సరాలలో వైసిపి పాలనలో జరిగిన ఒక్కొక్క అవినీతి ప్రస్తుతం వెలుగుచూస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గోమాతలకు నాణ్యమైన దాణా అందించాలని పలువురు కోరుతున్నారు. గత వైసిపి పాలనలో గోశాలలో జరిగిన అవినీతి పై సమగ్ర విచారణ జరిపించే అవినీతిని వెలుగు తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు కోరుతున్నారు.

వారసత్వ కట్టడాలు,
పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

డాక్టర్ పద్మశ్రీ చంద్రశేఖర్
15 మందితో నూతన కమిటీ ఏర్పాటు

కాకినాడ, ఆగస్ట్ 10 (ఆంధ్రపత్రిక): వారసత్వ కట్టడాలను కాపాడు కుంటూ పర్యావరణాన్ని పరిరక్షించు కోవాలని పీపుల్స్ వరల్డ్ కమిషన్ డ్రాట్ అండ్ ఫ్లడ్ అసోసియేషన్ (కరువు వరద నివారణ సంస్థ) పిలుపునిచ్చింది. ఈ సంస్థకు అంతర్జాతీయ స్థాయిలో వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా, రామన్ మెగాసేసే అవార్డు గ్రహీత డాక్టర్ రాజేంద్ర సింగ్ అధ్యక్షుడుగా వ్యవహరించే కాకినాడలో ఏర్పాటు చేసిన ఈ సంస్థకు చీఫ్ అడ్వైజర్గా శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకుడు, డాక్టర్ పద్మశ్రీ సంకురాత్రి చంద్రశేఖర్ నియమితులయ్యారు. స్థానిక కో ఆర్డినేటర్గా పెసింగి ఆదినారాయణ, సభ్యులుగా ఎల్ సత్యనారాయణ (టిక్కు), కే మృత్యుంజయరావు, డాక్టర్ చిట్లా కిరణ్, ఏపీజే విను, కిషోర్, చిలుకూరి రామ్ కుమార్, డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్, దూసర్లపూడి రమణ రాజు, వక్కలంక రామకృష్ణ, నందమూరి వినోద్, వివిఎల్ఎన్ మూర్తి, చిక్కాల సుబ్రహ్మణ్యం, శీమకుర్తి సురేఖలను సభ్యులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పెనుమర్తిలో ఉన్న శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రిలో చీఫ్ అడ్వైజర్ డాక్టర్ పద్మశ్రీ చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పద్మశ్రీ చంద్రశేఖర్ మాట్లాడుతూ కాకినాడ సామర్లకోట కెనాల్ రోడ్డు పనులను పూర్తి చేయాలని అలాగే కాలవలో ఉన్న పూడికలు తీసి సుందరీకరణ చేయాలని మడ అడవుల సంరక్షణకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కాకినాడ నగరంలో వారసత్వ కట్టడాలను సంరక్షించి ముంపు బారిన 16 ప్రాంతాలను తప్పించేలా ప్రణాళిక రూపొందించా లని సూచించారు. ఈ మధ్యకాలంలో జరిగిన వయనాడ్, హిమాచల్ ప్రదేశ్ వంటి చోట్ల వరదల మృతులకు సంతాపాన్ని ప్రకటించగా బాధితులకు అండగా నిలవాలని చంద్రశేఖర్ కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణం కాపాడి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని చంద్రశేఖర్ కోరారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు, మడ అడవుల సస్యరక్షణకు, కాకినాడ సుందరీకరణకు సంబంధించి పలు ఆసక్తికరమైన అంశాలపై సభ్యులు చర్చించారు. కాకినాడ పరిసర ప్రాంతాల్లోని చారిత్రక కట్టడాలు, పకృతి పర్యావరణాన్ని కాపాడుకోవాలని దాని విషయాలను ప్రజలకు తెలియజేసి పర్యావరణ పరిరక్షించుకోవాలని సూచించారు. ఇంకా పలు అంశాలపై కార్యవర్గ సభ్యులు చర్చించారు.

పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు భూముల ప్రతిపాదన
బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలి

కర్నూలు ఆగస్టు 10(ఆంధ్రపత్రిక): సొంత దేశ ముస్లింలను లాభం చేయు లక్ష్యం లేని నరేంద్ర మోడీ టీం పాలనలో ముస్లింల హక్కులను అణచివేయాలని వక్ఫ్ బోర్డు భూముల సవరణ బిల్లును పార్లమెంటు లో ప్రవేశపెట్టి అధికార బలముతో ఆమోదించుకొని ముస్లింలకు తీరని అన్యాయం చేయాలని నరేంద్రమోడీ పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు భూముల ప్రతిపాదన బిల్లును తక్షణమే ఉపసంహ రించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.జిలాని డిమాండ్ చేశారు.మరి కే.జిలాని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు దేశ ప్రజలందరూ స్వేచ్ఛగా సుఖమయ జీవనం గడపటం కోసం రాజ్యాంగాన్ని చట్ట రూపం చేసి దేశమంతా అభివృద్ధి చేసిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మహా నాయకుల సేవలను గుర్తించలేని పలువురు దురాశ రాబందుల ఖర్చులతో పెంచి పోషించిన నటుడు నరేంద్ర మోడీ పాలనలో దేశ సంపదను గండి కొట్టించి దోచుకోవాలనే దురుద్దేశంతో నరేంద్ర మోడీ టీం అధికార బలాన్ని అడ్డుపెట్టుకొని ముస్లింల హక్కులను అణచివేసి ముస్లింలను బానిసలుగా చేయాలనే దుడుకుతనముతో హద్దులు మీరి వక్ఫ్ బోర్డు భూములను సవరణ చేయడానికి నరేంద్ర మోడీ టీం పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు భూముల ప్రతిపాదన బిల్లును తక్షణమే ఉపసంహరించు కోవాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.జిలాని డిమాండ్ చేశారు.లేని పక్షములో రాష్ట్రపతి గారే సమాధానం చెప్పాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రపతి కార్యాలయం ముందు సత్యాగ్రహ దీక్ష చేపడతామని కే.జిలాని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేగా జ్యోతుల నెహ్రూ గెలుపుతో భారీ అన్నదానం

గోకవరం, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక) : గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డి గ్రామంలో వల్మీక వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో టిడిపి నాయకులు ఏగి సత్తిబాబు శనివారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్యేగా గెలుపొందితే స్వామివారి దేవాలయంలో భారీ అన్నదానం నిర్వహిస్తానని ఏగి సత్తిబాబు (మెకానిక్) మొక్కుకోవడం జరిగింది. శనివారం నాడు గుమ్మళ్లదొడ్డిలో శ్రీ వల్మీక వెంకటేశ్వర స్వామి ఆలయంలో మణిమ్మ చేతుల మీదుగా పూజలు నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలు అందించడం జరిగింది. తదుపరి భారీ అన్నదానం కార్యక్రమం మణమ్మ చేతుల మీదగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీటీసీ కోట సత్యవతి పెదసూరిబాబు దంపతులు, నాగుల పల్లి నారాయణ కుమార్, అచ్చుతాపురం టిడిపి నాయకులు కోలా వెంకటేశ్వరరావు (ఏసుబాబు) కొత్తపల్లి సత్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరి గింది.

కోనసీమ ఒడిలో బాలోత్సవం..

జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన రెడ్డి సుబ్రహ్మణ్యం,ఆర్డీఓ సత్యనారాయణ
అత్యధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు
ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

రావులపాలెం, ఆగస్టు 10 ఆంధ్రపత్రిక: నేటి బాలలే రేపటి పౌరులు అనే నానుడితో కోనసీమ బాలోత్సవం ప్రారంభించామని పిల్లలకు చిన్ననాటి నుండే సాంస్కృతిక కార్యక్రమాలలోనూ ఆటలలోను మనో వికాసాన్ని కలిగించడానికి ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని జితేంద్ర సేవా ఫౌండేషన్ చైర్మన్ మట్టపర్తి జితేంద్ర కుమార్, కోనసీమ బాలోత్సవ అధ్యక్షులు కర్రి కాశీ విశ్వనాథం,మరియు మనం ట్రస్ట్ ఇన్చార్జి యండూరి పవన్, మనం ట్రస్ట్ చైర్మన్ కె.వీరబాబులు అన్నారు.శనివారం కొత్తపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కోనసీమ బాలోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తు ఢిల్లీలోనో, లోక్ సభలోనో,శాసన సభలోనో లేదని కేవలం విద్యా సంస్థల ద్వారా నిర్దేశించే విద్యార్థుల చేతుల్లో ఉందనీ తెలిపారు.విద్యాసంస్థలు విద్యార్థుల యొక్క నైపుణ్యత వెలికి తీయడం వారిని బావిభారత పౌరులుగా తీర్చిదిద్ద టమే లక్ష్యంగా పెట్టుకుని విద్యా సంస్థలు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పిల్లల అభిప్రాయాలు తెలుసుకొని వాటికి తగ్గట్టుగా ఆలోచనలు చేసి ప్రోత్సహించి వాళ్ళ అభివృద్ధి వైపు అడుగులు వేయాలని కోరారు.కోనసీమ బాలోత్సవం నిర్వహించిన జితేంద్ర కుమార్, పవన్ కుమార్ లను అభినందించారు.ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఇంకా అనేక చెప్పట్టాలని ఆయన కోరారు. ఆర్డీఓ జి.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో నైపుణ్యత పెంపొందించే విధంగా తల్లి దండ్రులు ఉండాలని తెలిపారు.ఎంతో మంది నాయకులు, ఈ విద్యాసంస్థల ద్వారానే తారా స్థాయికి చేరుకున్నారని విద్యార్థుల భవిష్యత్తు దిశ, దశ నిర్దేశిత్వం చేసేది ఇక్కడ నుండేనని ఆయన అన్నారు.స్థానిక సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కర రావు,ప్రముఖ అంతర్జాతీయ శిల్పి రాజ్ కుమార్ వడయార్, మందపల్లి మాజీ సర్పంచ్ చింతం విజయకృష్ణ మోహన్,సత్తిరాజు ఉషా రాణి,బండారు సూర్యనారాయణ,కముజు వెంకటేశ్వర రావు, సత్తిరాజు ఆదిత్య కిరణ్,మట్టపర్తి సూర్యచంద్ర రావు,తోట వెంకటేశ్వర రావు,కమిటీ సభ్యులు గంగుమల్ల రాజు, షేక్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

బాలోత్సవంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు..

కోనసీమ బాలోత్సవం కార్యక్రమంకు కోనసీమ జిల్లా అంతటా ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు వందలాది సంఖ్యలో పాల్గొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విచిత్ర వేషధారణ, కోలాటాలు, నాట్య ప్రదర్శనలు,నృత్య ప్రదర్శనలు, లఘు నాటికలు,చిత్రలేఖనం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 32 అంశాలకు సంబంధించి జడ్జిమెంట్ ఇచ్చారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని తెలిపారు.

చల్లావారిమెరకలో డిజిటల్ తరగతి గదిని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయకర్

మొగల్తూరు ఆగస్టు10 (ఆంధ్రపత్రిక): పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామం చల్లవారిమెరక ఎలిమెంటరీ పాఠశాల యందు శనివారం మధ్యాహ్నం నార్త్ ఆంగ్ల ఎడ్యుకేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆర్థిక సహకారంతో చల్లా బెనర్జీ మరియు మేళం సోమ సత్య రంగనాథన్ ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన డిజిటల్ (క్లాస్ రూమ్) తరగతి గదిని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, టిడిపి ఇన్చార్జి పొత్తూరి రామరాజు, జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్థానిక స్థల దాతలు చల్లా వీర వెంకట సత్యనారాయణ, చల్ల దానయ్య నాయుడు, చల్లా రేణుక శ్రీనివాస్, నార్త్ ఆంగ్లయ ఎడ్యుకేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు నున్న సునీల్ కుమార్, వీర నరేంద్ర, కే ఆనంద్, ఎం సురేష్ యాదవ్ తదితరులును ప్రజా ప్రతినిధులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల టిడిపి అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, మొగల్తూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కొల్లాటి గోపికృష్ణ, స్కూలు మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ చెన్నుశ్రీనివాస్, సత్తినేని త్రినాథ్, సత్తినేని సర్వేశ్వరరావు వనమాల శ్రీనివాస్, పేరు పాలెం నార్త్ సర్పంచ్ పేరుపాలెం వెంకన్న, కుంకటపెద్దిరాజు, ఈవన శ్రీనివాస్, దేవరపల్లి సత్తిబాబు, పృధ్వీరాజు, ఓసూరిరాంబాబు, చల్లా లక్ష్మణ్ కుమార్, అందే జగదీష్, తిరుమల ప్రకాష్, తోట వెంకటేష్,ఎం.ఈ.ఓ. ఉన్నమట్ల శామ్యూల్ జాన్, స్కూల్ హెచ్.ఎం. దేగల ద్రువిత, సి ఆర్ పి లోకంఆనంద్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా ముఖ్యఅతిథిలకు పూల వర్షంతో పాఠశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యువత బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలి

నషా విముక్త భారత్ అభియాన్ ర్యాలీ ప్రారంభంలో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

అరికట్టడానికి అందరూ కలిసి రావాలి : సీపీ శంఖబ్రత భాగ్చీ

విశాఖపట్నం, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక) : డ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాల వినియోగానికి, చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి ప్రజలను వాటికి దూరంగా ఉంచాలనే లక్ష్యంతో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆర్.కె. బీచ్ రోడ్డులో అవగాహన ర్యాలీని, పోలీస్ కమిషనర్ తో కలసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, వివిధ విభాగాల అధికారులతో కలిసి ర్యాలీలో భాగస్వామ్యం అయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్తు కోసం శ్రమించాలని సూచించారు. డెమోగ్రాఫిక్ డివిడెండ్ అనే కాన్సెప్ట్ పై వ్యసనాల ప్రభావం తీవ్రంగా పడుతుందని పేర్కొన్నారు. గంజాయి మహమ్మారి చాలా సమస్యలకు మూలకరణంగా నిలుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాల భారి నుంచి బయట పడేందుకు అందరూ డి. అడిక్షన్ సెంటర్ సేవలను అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. కళాశాల, యునివర్సిటీ విద్యార్థులు క్యాంపస్ అంబాసిడర్లుగా తయారవ్వాలని, తోటి యువతలో మార్పు తీసుకురావాలని హితవు పలికారు. గంజాయి లాంటి మహమ్మారిని తరిమికొట్టేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గంజాయి సరఫరా, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి అరికట్టాలని పేర్కొన్నారు.పోలీస్ కమిషనర్ శంఖబ్రత్ భాగ్చీ మాట్లాడుతూ, నషా అంటే కేవలం గంజాయి వినియోగం మాత్రమే కాదని, అన్ని రకాల మత్తు పదార్థాల వినియోగించే వ్యసనాలని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా అనేది జాతీయ సమస్యగా పేర్కొంటూ దీన్ని అరికట్టేందుకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఫ్యాషన్ గా భావించి యువత మత్తులోకి దిగవద్దని, తర్వాత బాధపడొద్దని హితవు పలికారు. ఈ మధ్యకాలంలో చాలా మంది ఈ ఉచ్చులోకి దిగిపోతున్నారాని వారు సమస్యలోకి చిక్కుకోవటంతో పాటు కుటుంబాన్ని కూడా నెట్టేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది తల్లిదండ్రులు తనకు ఫోన్ చేస్తున్నారని, తమ పిల్లలు వ్యసనాల భారిన పడ్డారని వేదన చెందుతూ మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా సీపీ గుర్తు చేశారు. దయచేసి యువత వ్యసనాల భారిన పడొద్దని. తల్లిదండ్రులకు వేదన మిగల్చొద్దని సూచించారు. రిహెబిలిటేషన్ సెంటర్ల సేవలను అందరూ ఉపయోగించుకోవాలని హితవు పలికారు.కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ డి.డి. రామారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి శ్రీదేవి, విద్య, న్యాయ, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హర్డ్స్ స్వచ్ఛంద సంస్థ వార్షికోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణ మూర్తి

వేపాడ,ఆగస్టు10(ఆంధ్రపత్రిక): మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో హరిత ఇంటెగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (హర్డ్స్) స్వచ్ఛంద సంస్థ ప్రధమ వార్షికోత్సవ వేడుకలు ఆ సంస్థ వ్యవస్థాపకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన విశ్రాంత వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేసే సంస్థలు చాలా అరుదుగా ఉన్నాయన్నారు. హర్డ్స్ సంస్థ పర్యావరణ రక్షణకు రెండు జిల్లాలలో పనిచేయడం అభినందనీయం అన్నారు. మూఢనమ్మకాల నిర్మూలన దిశగా పల్లె ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే టి.యన్.టి.యు.సి. పార్లమెంటు నియోజకవర్గ విజయనగర జిల్లా అధ్యక్షుడు విక్రమ్ జగన్నాధం మాట్లాడుతూ వ్యవసాయ సాగుకుపకరించే నూతన యంత్రాల పై రైతులకు అవగాహన కల్పించడములోను, వాతావరణ పరిస్థితులకు సరిపడే వంగడాలను, ఉద్యానవన మొక్కలను రైతులకు అందజేయడములో హర్డ్స్ సంస్థ కృషి అభినందనీయమన్నారు. జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ప్రతీ మండలములో స్థాపించబడాలని, ఉన్న కొద్దిపాటి సంస్థలు తమ శాఖలను ప్రతీ గ్రామంలో విస్తరించాలన్నారు. హర్డ్స్ సంస్థ వ్యవస్థాపకుడు ఆర్.హరిబాబు వివిధ కార్పొరేట్ సంస్థల ద్వారా ఇప్పటికే ముప్పై రెండు లక్షలకు పైగా మొక్కలు నాటించడములో ముఖ్య సూత్రధారిగా వ్యవహరించాడని, అతని కృషి అభినందనీయమని అన్నారు. అదేవిదంగా హరిబాబు పాలథిన్ వాడకం వలన కలిగే దుష్ప్రభావాలను, ఏడాదిగా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలోని వివిధ మండలాలలో సంస్థ చేసిన కార్యక్రమాలను వివరించారు. రెండువందల ఫలసాయ మొక్కలను అతిధుల చేతుల మీదుగా గ్రామస్తులకు అందజేసారు. గ్రామంలోని రామాలయం వద్ద పలు రకాల మొక్కలు నాటారు. అనంతరం అతిధులను దుశ్శాలువలతో సత్కరించారు. ఈ వేడుకలలో వందల సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మళ్ల అప్పలనాయుడు సంవత్సరీకం

మునగపాక,ఆగస్టు10(ఆంధ్రపత్రిక): శనివారం నాగులాపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ అయిన మళ్ల అప్పలనాయుడు సంవత్సరీకం కార్యక్రమానికి విచ్చేసి నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ శాసన సభ్యులు పీవీవీఆర్ నాయుడు(గణబాబు), మరియు స్థానిక నాయకులు యల్లపు భాస్కర్రావు, దొడ్డి శ్రీనివాసరావు, కర్రి భాస్కరరావు, సంఘ సేవకులు కాండ్రేగుల చందు, పెదరాజు, మళ్ళ అప్పల నాయుడు, నూకాలయ్య పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి భారీ విరాళాలు

మునగపాక,ఆగస్టు10(ఆంధ్రపత్రిక): మునగపాక గ్రామంలో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి శ్రీ సుందరపు సత్యనారాయణ కుమారుడు సతీష్ కుమార్ 1,00,000 రూపాయలు, కర్రి సాయి కృష్ణ 2,22,222 రూపాయలు మరియు బీశెట్టి శివ సూర్య అప్పారావు 11,111 రూపాయలు విరాళంగా అందజేయడం జరిగినది.

స్కందషష్టికి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు

మొగల్తూరు ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కేపీ పాలెం నార్త్ గ్రామం కందులపాటీ వారి మేరకు నందు వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి ఆలయం నందు శనివారం స్కంద షష్టి సందర్భంగా కే.పీ. పాలెం గ్రామానికి చెందిన కందుల పాటి సూర్యనారాయణ–వెంకటలక్ష్మి, కాపిశెట్టి సత్యనారాయణ–గోపి కుమారి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. వారి ఆర్థిక సహకారంతో ఆలయ ఆవరణలో భక్తులకు అన్నసంతర్పణ సుమారుగా 500 మంది భక్తులకు ఏర్పాటు చేశారు.

ఆలయ వ్యవస్థాపకులు కందులపాటీ ముత్యాలరావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు. షష్టి సందర్భంగా స్వామివారి ఆలయంలో శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర భక్త సమాజం నిర్వాహకులు జవాదీ కృష్ణ ఆధ్వర్యంలో బృందం సభ్యులు ఆలపించిన భక్తిగీతాలు స్కంద షష్టి భక్తులను పెద్ద ఎత్తున ఆకట్టుకున్నాయి.

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా చైర్మన్ పరశురాం

మొగల్తూరు ఆగస్టు 10 (ఆంధ్ర పత్రిక): పాఠశాల పరిధిలో తల్లి దండ్రులు గ్రామస్తులు సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని గోడావారిపాలెం ఎలిమెంటరీ పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గోడా పరుశురాం అన్నారు. శనివారం ఆయన మా "ఆంధ్రపత్రిక ప్రతినిధి"తో మాట్లాడారు. పాఠశాల పరిధిలో తల్లిదండ్రులు తనను కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ఆయన తల్లిదండ్రులకు గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన పరుశురాముకు గ్రామ పెద్దలు గోడ బాబురావు, మెడగల్పు శ్రీను, మెడగల్పు సువర్ణ రాజు, మెడగల్పు రాజశేఖర్, గోడ మురళి, గోడ విజయ్ భాస్కర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

11 నుంచి ఆహ్వాన నాటిక పోటీలు

మునగపాక, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): గ్రామీణ యువజన మందిరం 60 వసంతోత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీ ఆదివారం నుంచి 15వ తేదీ వరకు ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్టు యువజన మందిరం అధ్యక్షులు ఆడారి గంగమహేష్ తెలిపారు. సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ యువజన మందిరం వసంతోత్సవాల సందర్భంగా కళాకారులను ప్రోత్సహించేందుకు నాటిక పోటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నందీశ్వర కళా ప్రాంగణం తులసీ కళావేదికపై జరిగే ప్రదర్శన లను విజయవంతం చేయాలన్నారు. 11వ తేదీ రాత్రి 8 గంటల కు 'రాత' 9గంటలకు 'దానానికి దారులెన్నో' నాటి క ప్రదర్శనలు ఉంటాయన్నారు. అలాగే 13వ తేదీన రాత్రి 7గంటలకు విజయవాడ మైత్రి కళానిలయం వారి 'బంధం' నాటిక, రాత్రి 9.30 గంటలకు విశాఖపట్నం తెలుగు కళాస మితి వారి 'నిశ్శబ్దమా నీ ఖరీదెంత' నాటిక ప్రదర్శన ఉంటుందన్నారు. 14న రాత్రి 7 గంటలకు గుంటూరుకు చెందిన శ్రీ గణేష్ ఆర్ట్స్ 'తొక్క తీశారు" నాటిక, రాత్రి 9 గంటలకు పెందుర్తి నటరాజ డ్రమేటిక్ అసోసియేషన్ 'శిథిలజీవి' నాటిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. 15వ తేదీన వసంతోత్సవ ముగింపులో భాగంగా రాత్రి 8.30 గంటలకు గోవాడ క్రియేషన్ హైదరాబాద్ వారి "మూల్యం" నాటిక ప్రదర్శిస్తారన్నారు.

ఆయా ప్రదర్శనలు విజయ వంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యువజన మందిరం ఉపాధ్యక్షుడు దాడి అప్పలనాయుడు, ఎ.వి.సత్యనారాయణ, బొడ్డేడ అప్పలనాయుడు, కె.వి.ఎస్ అప్పారావు పాల్గొన్నారు.

నేరాలు నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి

నగర సిపి డాక్టర్ శంఖ బ్రాత బాగ్చి

విశాఖపట్నం, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నగర సిపి డాక్టర్ శంఖ బ్రాత బాగ్చి అన్నారు. మధురవాడ, పనోరమ హిల్స్ లో ఒక ఇంటిలో చోరి జరిగినదని తెలుసుకున్న నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, తక్షణం సదరు నేరం జరిగిన ప్రాంతానికి నగర క్రైమ్ విభాగ అధికారులతో వెళ్ళి, దొంగతనం జరిగిన విధానం క్షుణ్ణంగా పరిశీలించారు. మధురవాడ, పనోరమ హిల్స్ లో నివసిస్తున్న ఒక కుటుంబం, ఊరు వెళ్ళడం తో జరిగిన ఈ చోరీ నందు బంగారం, నగదు పోవడం గుర్తించడం జరిగినది , సంఘటన ప్రాంతాన్ని క్రైమ్ డీసీపీ, ఏడీసీపీ,ఏసీపీ లతో కలిసి వెళ్లి స్వయంగా పరిశీలించిన సిపి గారు చోరీ జరిగిన తీరును, చుట్టుప్రక్కల ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు, చోరీ చేసిన వ్యక్తులను గుర్తించి తక్షణం అరెస్టు చేయాలనీ ఆదేశించారు, క్రైం ఉన్నతాధికారులు నిర్ణీత వ్యవధిలో చోరీ నిందితులను పట్టుకుంటామని తెలిపారు. చోరీ జరిగిన చుట్టుప్రక్కల వారితో మాట్లాడి ఇకపై ప్రాంతాల్లో యెటువంటి దొంగతనాలు జరుగకుండా నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు, అందులో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు, మరియు ఫుటేజ్ 30 రోజుల వరకూ భద్రముగా ఉంచుట. పరిసర ప్రాంతాలలో దట్టమైన పొదలు పూర్తిగా తొలగించి. ప్రాంతమంతా విజిబుల్ గా కనిపించేలా చేయడం. ఆయా ప్రాంతాలలో లైటింగ్ మరింత పెంచేలా. సెక్యూరిటీ 24/7 ఉండేలా.

దూరప్రాంతాలకు వెళ్ళేటప్పుడు ఇంటి భద్రత కోసం పోలీసు శాఖ కల్పిస్తున్న భద్రతా ఏర్పాటూ అయిన లాకెడ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) వినియోగం. నైట్ బీట్ లను ఆయా ప్రాంతాలలో పెంచడం. పై ఆరు భద్రతా ప్రమాణాలను తగు కార్యాచరణతో నిర్ణీత సమయంలో అమలులోనికి తీసుకురావాలని, లాకెడ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ వినియోగం పై మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే చోరీ చేసిన నిందితులను తక్షణం గుర్తించాలని అధికారులకు సిపి గారు స్పష్టమైన ఆదేశాలను సంఘటన చోటు చేసుకున్న ప్రాంతములోనే ఇవ్వడం జరిగినది.

మొగల్తూరులో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మొగల్తూరు, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): యు.టి.ఎఫ్. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎస్సార్ పోలిశెట్టి టీచర్ హోమ్ నందు స్వర్ణోత్సవ వేడుకలు మండల యు.టి.ఎఫ్ ప్రధాన కార్యదర్శి సి. హెచ్..శ్రీనివాస్ శనివారం ఏర్పాట్లు చేయగా, మండల అధ్యక్షులు సిహెచ్ కృష్ణ మోహన్ అధ్యక్షతన స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించారు. యు.టి.ఎఫ్ సీనియర్ నాయకులు పొదిలి కృష్ణమూర్తి, యుటిఎఫ్ పతాకావిష్కరణ చేశారు.

మండలంలోని విశ్రాంత ఉపాధ్యాయులు చింతపల్లి ఆంజనేయులు మరియు ఎస్ ఎం ఎస్.అలీవలి, వేడుకలో పాల్గొన్నారు. మండల గౌరవ అధ్యక్షులు ఎన్.బుజ్జి బాబు, సహాధ్యక్షులు ఏ.మురళీధర్, కోశాధికారి కొల్లాటి బ్రహ్మయ్య మరియు మండల కార్యదర్శులు పి.మాధవ్, ఎస్.కె.జానీ, వై.శ్యాంబాబు, జిల్లా కౌన్సిలర్ శ్రీమతి కే ఎన్ వి. సుజాత మరియు ఉపాధ్యాయులు జె ఎస్ వి వి లింగేశ్వరరావు కె. శేష శ్రీను, కె.వరప్రసాద్, ఎం.సాయికుమార్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పంచాయతీ ఎంట్రీ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి రామానాయుడు భరోసా

మొగల్తూరు, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): పంచాయతీ ఆపరేటర్లు సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని శనివారం అందజేసినట్లు పశ్చిమగోదావరి జిల్లా ఈ పంచాయతీ ఆపరేటర్ సంఘం జిల్లా అధ్యక్షులు గుత్తుల వాసు తెలిపారు. 214 నుండి గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న తమకు జనరల్ ఫండ్ నుండి 15%ష్ట్ర% వ ఫైనాన్స్ నుండి మాకు ఎంపీ ఎస్ పద్ధతిలో ఉద్యోగ భద్రత కల్పించి సకాలంలో నేరుగా జీతాలు ప్రభుత్వంచే నగదు రూపంలో నెలనెలా తమ లాంటి ఉద్యోగులకు అందజేసే చర్యలు చేపట్టాలని కోరినట్లు ఆయన తెలిపారు.

తాము చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నామని సమస్యను మంత్రి రామానాయుడుకు తెలియ పరచగా మంత్రి రామానాయుడు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం చేసేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లాలో ప్రతి మండలం నుండి ముగ్గురు సభ్యులు ఈ పంచాయతీ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన దుర్గాప్రసాద్

అయినవిల్లి, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): గ్రామ పంచాయతీల్లో ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినో త్సవ వేడుకల నిర్వహణకు ఇచ్చే మొత్తాన్ని కూటమి ప్రభుత్వం గణ నీయంగా పెంచడం పట్ల అయినవిల్లి మండలం కొండుకుదురు గ్రామ సర్పంచ్, జనసేన పార్టీ నాయకుడు మేడిది దుర్గాప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకూ మైనర్ పంచాయతీలకు రూ.100, మేజర్ పంచాయతీలకు రూ.250 ఇచ్చేవారని, ఇప్పుడు ఆ మొత్తాలను రూ.10 వేలు, రూ.25 వేలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. 2011 జనాభా ఆధారంగా 5 వేలులోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.10 వేలు, 5వేలు పైబడి జనాభా ఉన్న పంచాయతీలకు రూ.25 వేలు అందిస్తారని, అదే విధంగా జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు కూడా ఇదే విధంగా రూ.10 వేలు, రూ.25 వేలు చొప్పున నిధులు అందిచడం పట్ల దుర్గాప్రసాద్ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో గ్రామ పంచాయతీలకు పూర్వ వైభవం రానుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

బంగ్లాలో మరోమారు అల్లర్లు

(మొదటిపేజీ తరువాయి)

చేసుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఇతర న్యాయమూర్తులు దిగిపోవాలంటూ కోర్టు వద్ద నిరసనలు చేశారు. దాంతో ఆయన దిగొచ్చారు. తాను రాజీనామా చేస్తానని వెల్లడించారు. బంగ్లా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి.. ఇతర న్యాయమూర్తులతో సమావేశానికి పిలుపునిచ్చారు. అయితే దీనికి తాత్కాలిక ప్రభుత్వం అనుమతి లేదని, అలాగే ఆయన దేశం విడిచి పారిపోవచ్చనే వార్తలతో ఈ నిరసనలు ఒక్కసారిగా చెలరేగాయి. విద్యార్థులతో పాటు పలువురు నిరసనకారులు సుప్రీంకోర్టు వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. దీంతో న్యాయమూర్తుల సమావేశం అర్ధంతరంగా ఆగిపోయింది. అక్కడితో శాంతించని ఆందోళనకారులు కోర్టును చుట్టుముట్టారు. చీఫ్ జస్టిస్ గంటలో దిగిపోవాలంటూ డిమాండ్లు చేయగా.. ఆయన అందుకు అంగీకరించాల్సి వచ్చింది. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా ఇటీవల వైదొలిగిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి యూనస్‌ను సారథిగా నియమితులయ్యారు.

ముయిజ్జుతో జైశంకర్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరూ అనేక అంశాలపై చర్చలు జరిపారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆగస్టు 11వరకు అక్కడే ఉండనున్న ఆయన.. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. చివరిసారిగా 2023 జనవరిలో జైశంకర్ అక్కడ పర్యటించిన విషయం తెలిసిందే. భేటీకి సంబంధించి 'ఎక్స్'లో స్పందించిన జైశంకర్.. అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ కావడం విశేషమన్న ఆయన.. భారత ప్రధాని మోదీ తరఫున శుభాకాంక్షలు తెలియజేసినట్లు వివరించారు. తమ ప్రజలు, ఈ ప్రాంత ప్రయోజనాల కోసం భారత్–మాల్దీవుల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయన్నారు. అనంతరం ముయిజ్జు మాట్లాడుతూ.. తమ మిత్రదేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ఉంటుందని.. మాల్దీవులకు అవసరమైనప్పుడల్లా సహాయాన్ని అందిస్తుందని అన్నారు.

గాజాపై ఇజ్రాయెల్ దాడి..

(మొదటిపేజీ తరువాయి)

పాఠశాలలో తలదాచుకుంటున్న వారిపై ఇజ్రాయెల్ దాడి చేసింది. అంతర్జాతీయ మీడియా తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గాజాలో నిరాశ్రయులు తలదాచుకుంటున్న ఓ పాఠశాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. ఈ దాడిలో దాదాపు వంద మందికి పైగా ప్రజలు మరణించగా, పలువురు గాయపడినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.గత వారంలో గాజాలోని మూడు పాఠశాలలపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. ఇటీవల ఓ పాఠశాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 30 మంది మరణించగా పలువురు గాయాలపాలయ్యారు. ఆగస్టు 1న దలాల్ ఆల్–ముఘ్రూబీ స్కూల్పై చేసిన దాడుల్లో 15 మంది మరణించారు.అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదుల మెరుపు దాడుల నేపథ్యంలో.. అందుకు ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోన్న విషయం తెలిసిందే. ఈ యుద్ధంలో ఇప్పటివరకు గాజాలో 40,000. మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. ఇటీవల జరిగిన హమాస్. హెజ్ బొల్లాల కీలక నేతల హత్యల నేపథ్యంలో పరిస్థితి తీవ్రరూపం దాల్చింది. హమాస్ ను భూస్థాపితం చేస్తామంటూ ఇజ్రాయెల్ గాజాపై బాంబుల వర్షం కురిపిస్తోంది. వాటి ధాటికి అక్కడి భవనాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, తాగునీటి వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు దాదాపు 40 వేల మంది పాలస్తీనీయులు మృతి చెందినట్లు స్థానిక ఆరోగ్య శాఖ వెల్లడించింది.

తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు..!

(మొదటిపేజీ తరువాయి)

భద్రతలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రయాణికులు సైతం విమానాశ్రయాల్లో తనిఖీలు, భద్రత పట్ల అవగాహన కలిగి ఉండి.. భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. చంద్రబాబు హయాంలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బీజం పడిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అప్పుడు ఇంత భూమి ఎందుకు కేటాయించారని పలువురు విమర్శలు చేశారన్నారు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్ నిర్వహించారు. కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని మొక్కలు నాటారు. తల్లిపేరు మీద మొక్క నాటాలన్న ప్రధాని మోడీ సూచనలతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ.. చంద్రబాబు దూరదృష్టితోనే శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కేంద్రమంత్రి సూచించారు.

మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జాగర్లమూడిలో మాజీ ఎమ్మెల్యే కుప్పుస్వామి చౌదరి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయనకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య..చీరాల రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్క రించారు. అనంతరం వెంకయ్య నాయుడు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట పలువురు నాయ కులు, కార్య కర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. నిస్వార్థ సేవామూర్తి మాజీ ఎమ్మెల్యే కుప్పుస్వామి చౌదరి. దాతృత్వం, మానవత్వం, పాలన దక్షత, స్నేహ సౌరభం కలిగిన వ్యక్తి కుప్పుస్వామి. అన్నదానం కన్నా విద్యా దానం గొప్పదని చెప్పిన మహనీ యుడు. అలాంటి వారి గురించి నేటి తరాలకు తెలియాలి. అమరావతిలో వారి చరిత్రలతో మ్యూజి యం ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలు సైతం పల్లెల వైపు చూడని సమయంలో గ్రామాల అభివృద్ధికి వారు కృషి చేశారు. రాజకీయ నాయకులకు సానుకూల దృక్పథం ఉండాలి. గత ప్రభుత్వంలో ఏపీ అసెంబ్లీలో బూతులు మాట్లాడారు. అలాంటి వారికి బూత్‌లో ఓట్లు వేయ కుండా ప్రజలు బుద్ధి చెప్పా రు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు హుందాగా వ్యవహరించాలి.

ప్రాజెక్టులకు పాతపేర్లు మార్పు

(మొదటిపేజీ తరువాయి)

వైఎస్ఆర్ సహా వైకాపా నేతల పేర్లను సాగునీటి ప్రాజెక్టులకు పెట్టింది. ఈ నేపథ్యంలో వాటి పేర్లను మారుస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్ఆర్ పల్నాడు కరవు నివారణ ప్రాజెక్టు పేరును మార్చా రు. దీన్ని గోదావరి–పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టుగా నిర్ధారిస్తూ ఉత్తర్వులిచ్చారు. వైఎస్ఆర్ వేదాద్రి ఎత్తిపోతలను ముక్త్యాల ఎత్తిపోతల పథకంగా మారుస్తూ ఆదేశాలిచ్చారు. మొత్తం 12 ప్రాజెక్టులకు వాటి అసలు పేర్లు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

కూటమికి ఓటమి ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ భేటీ అయ్యారు. నియోజకవర్గాల వారీగా ఎంపీ టీసీలు, జెడ్పీటీసీ కౌన్సిలర్లతో సమవేశమయ్యారు. నేటితో ఉమ్మడి విశాఖ జిల్లాలో మొదటి విడత ప్రచారం పూర్తి కానుంది. అభ్యర్థి ఎవరనేది కూటమి నేతలు తేల్చుకోలేకపోతున్నారు. అభ్యర్థి ఎంపికపై బేధాభిప్రాయాలు కారణంగా కూటమి నాయకులు తర్జనభజన పడుతు న్నారు. కార్పొరేటర్ల సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, 12వ తేదీన నామినేషన్ వేస్తున్నానని.. ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 30వ తేదీ తర్వాత తమ వ్యూహం ఏంటో మీకు అర్థమవుతుందని బొత్స అన్నారు. మాజీ మంత్రి కన్నబాబు మాట్లాడుతూ తమకు బలం ఉంది కాబట్టే పోటీ చేస్తున్నామని.. బొత్స గెలిస్తే కౌన్సిల్‌లో ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. బలం లేకపోయినా ప్రలోభాలతో కూటమి నేతలు గెలవాలని చూస్తున్నారు. టీడీపీకి బలం లేకపోయినా.. బలం ఉందని ప్రచారం చేస్తున్నారు. వైస్రాయ్ కాలం నాటి రాజకీయాలు ఇప్పుడు చెల్లవు' అంటూ కన్నబాబు వ్యాఖ్యానించారు.

గ్రామ సచివాలయం పేరు.. గ్రామ సంక్షేమ కార్యాలయంగా మార్పు

అమరావతి,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): గ్రామ సంక్షేమ కార్యాలయంలో డిడిఓగా సంక్షేమ శాఖ చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం. గ్రామ సంక్షేమ కార్యాలయంలో ద్వారానే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన లబ్ధిదారులగుర్తింపు మరియు జాబితాను తయారు చేయాలని ఎటువంటి రాజకీయం ఒత్తిడి లేకుండా చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. గ్రామ పంచాయితీ కార్యాలయం, గ్రామ సంక్షేమ కార్యాలయం ప్రతి గ్రామంలో విడివిడిగా ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. ఈ ప్రక్రియ మొత్తం సెప్టెంబర్ 30 లోపు చేసి అక్టోబర్ 2 నుండి గ్రామ సంక్షేమ కార్యాలయం నుండి ఇప్పుడు పని చేస్తున్న ఐదు మంది ఉద్యోగులు తమ విధులను నిర్వర్తించాలని ఆలోచన చేస్తున్న ప్రభుత్వం.

వయనాడ్ బాధితులను ఆదుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

విగిరిపడినప్పటి నుంచి ఘటనకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విపత్తులో వందలమంది తమ సర్వస్వాన్ని కోల్పోయారని అన్నారు. ప్రకృతి విలయంలో వాళ్ల కలలన్నీ కల్లలైపోయాయని అన్నారు. ఈ దుఃఖ సమయంలో మీకు అండగా ఉంటామని బాధితులకు చెప్పినట్లు తెలిపారు. 'ఈ రోజు నేను రిలీఫ్ క్యాంపులో బాధితులను స్వయంగా కలిశాను. గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించాను. వారు చాలా కష్ట పరిస్థితిలో ఉన్నారు. వయనాడ్ విలయంలో చిక్కుకున్న వారికి అండగా నిలవాలి. అంతా కలిసి పనిచేస్తేనే బాధితులకు అఅండ దక్కగలదు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అంతా కలిసి పనిచేయాలి. ఆప్తులను కోల్పోయిన వారికి అండగా నిలుద్దాం. రాష్ట్ర ప్రభుత్వం నష్టం అంచనాలు పంపిన వెంటనే ప్రకృతి విపత్తు సాయం అందిస్తాం అన్నారు. సంఘటన జరిగిన రోజు ఉదయం నేను సిఎం పినరయి విజయన్‌తో మాట్లాడాను. మేము సహాయం అందజేస్తామని, వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చాను. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్. సైన్యం, పోలీసులు, వైద్యులు, ప్రతి ఒక్కరూ బాధితులకు వీలైనంత త్వరగా సహాయం చేయడానికి ప్రయత్నించారు. మృతుల కుటుంబీకులు ఒంటరిగా లేరని నేను హామీ ఇస్తున్నాను. వారికి మేము అండగా ఉన్నాం. కేరళ ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం వారికి సాయం చేస్తోందని తెలిపారు. వయనాడ్ కొండచరియల ప్రకృతి విపత్తును ప్రధాని

మోదీ శనివారం హెలికాప్టర్ ద్వారా వీక్షించారు. ఢిల్లీ నుంచి విమానంలో కేరళకు బయలుదేరిన ప్రధాని.. ఉదయం 11 గంటలకు కన్నూర్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. ఆయన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ రిసీవ్ చేసుకున్నారు. అక్కడ నుంచి ఓ ప్రత్యేక విమానంలో వయనాడ్ బయలుదేరారు. కొండచరియలు సంభవించిన చూరల్ మలా, మండక్కై ప్రాంతాలలో ఏరియల్ సర్వే నిర్వహించారు. రెస్క్యూ ఆపరేషన్, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల గురించి అధికారులను ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులను కలుసుకొని మాట్లాడారు. వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి విళయ తాండవం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించారు. అధికారులతో కేంద్ర సహాయం గురించి చర్చించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను కలుసుకున్నారు. తర్వాత ప్రాణాలతో బయటపడిన వారిని కలిసి కొండచరియల విధ్వంసం గురించి తెలుసుకోనున్నారు.

బిజెపి హర్‌ఘర్ తిరంగా యాత్ర

న్యూఢిల్లీ,ఆగస్టు 10 : బిజెపి హర్‌ఘర్ తిరంగా యాత్ర ప్రారంభం అయ్యింది. గుజరాత్ రాజ్‌కోట్‌లో జెపి నడ్డా దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరంగా యాత్రకు శ్రీకారం చుట్టారు.భారత స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు మరికొద్ది రోజుల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో 'హర్ ఘర్ తిరంగా' పేరిట బీజేపీ ప్రచార కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమాన్ని జాతీయ పండగగా నిర్వహించాలని జులైలో మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు పాల్గొని జాతీయ పతాకంతో సెల్ఫీ దిగి.. ఆ చిత్రాన్ని హర్‌తిరంగా.కామ్ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం విదితమే. ఆగస్టు 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు దేశంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ తిరంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనుంది. అలాగే ఆగస్టు 12, 13, 14 తేదీల్లో స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించనుంది. అదే విధంగా ఈ మూడు రోజులు యుద్ధ స్మారకాలను సందర్శించిన స్వాతంత్ర్య సమరంలో అమరులైన వారికి నివాళులర్పించనుంది. ఇక ఆగస్టు 14వ తేదీ దేశ విభజన జరిగిన నేపథ్యంలో మౌన ప్రదర్శన చేపట్టనుంది. ఆగస్టు 13 నుంచి 15వ తేదీ వరకు నివాసాలపై, వ్యాపార కేంద్రాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని ప్రజలకు బీజేపీ సూచించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పార్టీ శ్రేణులంతా పాల్గొనాలని ఆ పార్టీ సీనియర్ నేత తరుణ్ చుగ్ పిలుపు నిచ్చారు.

స్వర్ణోత్సవాలు చేసుకోవడం సంతోషదాయకం

(మొదటిపేజీ తరువాయి)

చేసుకొని స్వర్ణోత్సవాలు చేసుకోవడం సంతోషదాయకమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఈనాడు' యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి స్వర్ణోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జనహితమే లక్ష్యంగా ఈనాడు పత్రిక.... ఉషోదయాన తెలుగు లోగిళ్లను చేరుతోందని పేర్కొన్నారు. ప్రారంభమైన నాటి నుంచే పత్రిక వ్యవస్థాపకు లు రామోజీరావు ఈనాడు'కు విలువలు, విశ్వసనీయతను కవచాలుగా తొడిగారన్నారు. ప్రజాపక్షం వహిస్తూ కలం పోరు సాగించడాన్ని అలవరిచారని కొనియాడారు. "ప్రజలకు సమాచారం వేగంగా అందించడమే కాకుండా ప్రజా చైతన్యం కలిగించేలా వార్తలు, కథనాలు ఉండాలనే రామోజీరావు దృక్పథంతో ఈనాడు పాఠక లోకానికి చేరువైంది. పాలకుల తప్పొప్పులను, రాజకీయ నేతల తీరును నిష్పాక్షికంగా అక్షరాల్లోకి మలచి ప్రజలకు అందించింది. 'ఈనాడు' పత్రిక తరపున సమాజానికి మేలు కలిగించే కార్యక్రమాలను ఉద్యమ రూపంలో చేపట్టడాన్ని మరువకూడదు. భూగర్భజలాలను సంరక్షించు కోలేకపోతే భావితరాలకు తీరని కష్టం వస్తుందని గ్రహించి ఇంకుడు గుంతల నిర్మాణాలను 'ఈనాడు' ఒక యజ్ఞంలా చేపట్టింది. సమాచార హక్కు చట్టం, వినియోగదారుల హక్కుల చట్టం గురించి తెలుగు రాష్ట్రాల ప్రజలకు అవగా హన కల్పించడంలో ఈనాడు పాత్ర విస్మరించలేనిది. ప్రకృతి విపత్తుల సమయంలో ముందుగా ఈనాడు యాజమాన్యమే స్పందించి భారీ విరాళం ఇచ్చింది. దీంతో పాటు ప్రజల నుంచి సేకరించిన విరాళాలతో నష్టపోయిన ప్రాంతాలకు, ప్రజలకు సహాయ కార్యక్రమాలను పారదర్శకంగా చేసింది. తన మానస పుత్రిక 'ఈనాడు' స్వర్ణోత్సవ సంబరాలను రామోజీరావు కనులారా చూసుకొని ఉంటే ఎంతో సంబరపడేవారు. ఆయన కొద్ది నెలల క్రితమే మహాభినిష్క్రమణం గావించినా ఆయన అందించిన విలువలు, క్రమశిక్షణతో... ఈనాడు పత్రికను మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్, సంపాదకులు, పాత్రికేయులు, సిబ్బంది దిగ్విజయంగా ముందుకు తీసుకువెళ్తారనే విశ్వాసం ఉంది" అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

గూగుల్ ప్రధాన కార్యాలయంలో సిఎం రేవంత్

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించాయి. గూగుల్ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు.సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జోయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్ విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ విస్తరణ కార్యక లాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్‌బా బుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తెస్తుందని సీఎం అన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుందన్నారు. హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచు కుంటామన్నారు. జోయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబిం బించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జోయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం,రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పనిచేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్ లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

లోన్‌యాప్స్‌తో అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

నుంచి మన ఫోన్లకు వచ్చే మెసేజ్, మెయిల్స్, వాట్సప్ మెసేజ్‌లకు స్పందించవద్దని, లోన్‌యాప్, లాటరీ తగిలిందంటూ వచ్చే ఫోన్ కాల్స్‌తో అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. సైబర్ క్రైమ్ నిరోధానికి విజయవాడలో సైబర్ నేరాలకు వ్యతిరేకంగా నగర పోలీసులు సైబర్ క్రైమ్ అవేర్నెస్ వాక్ థాన్ నిర్వ మించారు. రోజురోజుకూ సైబర్ నేరాలు బాగా పెరిగిపోతున్నాయని, అమాయకులను నమ్మించి వారి ఖాతాల నుంచి లక్షల్లో దోచేస్తున్నారని అనిత అన్నారు. ఇలాంటి నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హోంమంత్రి పేర్కొన్నారు. ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని హోంమంత్రి అనిత హెచ్చరించారు. టెక్నాలజీ పెరిగిన తరువాత నేరాలు పెరిగాయన్నారు. టెక్నాలజీ వల్ల మనుషుల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని అనిత పేర్కొన్నారు. కూటమిసర్కార్‌కు తొలి అగ్నిపరీక్ష ప్రత్యేక వ్యవస్థ సైబర్ నేరాలను అరికట్టేందుకు 250 మంది సైబర్ కమాండోలు, 2000 మందికి సైబర్ సోల్జర్స్ శిక్షణ ఇచ్చి నగర పోలీసులు నియమించారు. టెక్నాలజీ పెరిగిన తరువాత నేరాలు పెరిగాయన్నారు. టెక్నాలజీ వల్ల మనుషుల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని అనిత పేర్కొన్నారు. దేశంలో 1700 కోట్లు 4 నెలల్లో సైబర్ నేరాల వల్ల పోగొట్టుకున్నారని తెలిపారు. చదువుకున్న వాళ్ళే సైబర్ నేరాలకు బలి అవుతున్నారన్నారు. ఫేస్ బుక్ లేదు అంటే ఆశ్చర్యపోతున్నారన్నారు. ఒక్క క్లిక్‌తో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయం చిన్న చిన్న పిల్లలు సైబర్ నేరాలకు గురై ఆత్మహత్య చేసుకుంటున్నారని అనిత చెప్పుకొచ్చారు. 50 లక్షల లోన్ ఇస్తానని తనకు కూడా మెసేజ్ చేశారన్నారు. లోన్‌యాప్స్ వల్ల యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వివరించారు. ఐఏఎస్, ఐపీఎస్ లు కూడా సైబర్ నేరగాళ్లకు బలైన వాళ్ళేనని హోంమంత్రి అనిత అన్నారు. స్టేట్ సైబర్ సెల్ కో ఆర్డినేషన్ టీం ఏర్పాటు చేస్తామన్నారు. మన భవిష్యత్ మన చేతిలో ఉందని.. కేస్ పెడతా అని బెదిరించగానే.. అసలు ఎందుకు తమపై కేస్ పెడుతున్నారు అని ప్రశ్నించడం లేదని వంగలపూడి అనిత అన్నారు.

బ్రెజిల్‌లో విమాన ప్రమాదం

న్యూఢిల్లీ,ఆగస్టు 10 : బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. సావోపాలో వద్ద ఓ విమానం అదుపు తప్పి కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 61 మంది ప్రాణాలు కోల్పోయారు. సోషల్ మీడియాలో ఈ ప్రమాద దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. గాల్లో అదుపు తప్పి చక్కర్లు కొట్టిన విమానం ఒక్కసారిగా కూలిపోయింది. భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. ఘటనా స్థలానికి పక్కనే ఇళ్లున్నాయి. వాటి వెనకాల చెట్ల పొదల్లో కూలిపోయింది. విమానంలో ఉన్న వాళ్లలో ఒక్కరు కూడా ప్రాణాలతో లేరని అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో ఓ ఇల్లు ధ్వంసమైనట్టు తెలిపారు. స్థానికులకు ఎలాంటి గాయాలు కాలేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాకియో లూలా డా సిల్వా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ ఓ నిముషం మౌనం పాటించాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనపై స్పందించింది. కాస్కావెల్ నుంచి టేకాఫ్ అయిన విమానం..విన్హెడో టౌన్‌లో ప్రమాదానికి గురైనట్టు వెల్లడించింది. అయితే...ఈ ప్రమాదానికి కారణమేంటన్నది మాత్రం ఇంకా తెలియలేదని వివరించింది. విచారణ జరుగుతోందని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని తెలిపింది. ప్రస్తుతానికి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పుతోంది. ప్రమాదానికి ముందు చేసిన ట్రాకింగ్ ప్రకారం విమానం 4,100 అడుగుల ఎత్తులో ఉంది. సావోపాలోకి వచ్చే సమయంలోనే ఇలా కుప్ప కూలిపోయింది. ప్రత్యక్ష సాక్ష్యులు ఈ ప్రమాదాన్ని తలుచుకుని వణికిపోతున్నారు. కొంచెంలో పెను ప్రమాదం తప్పిందని, లేకపోతే విమానం నేరుగా తమ ఇళ్లపై పడిపోయేదని వివరిస్తున్నారు. ఈ శబ్దం వినగానే ఒక్కసారిగా గుండె ఆగిపోయినట్టుగా అనిపించిందని అంటున్నారు. ఈ శబ్దం విన్న వెంటనే చాలా మంది బయటకు పరిగెత్తుకుంటూ వచ్చారు. ఇళ్ల వెనకాలే పొదల్లో విమానం పడిపోవడాన్ని చూసి షాక్ అయ్యారు.

త్వరలో తెలంగాణ అధ్యక్షుడి నియామకం

హైదరాబాద్,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): తెలుగు ప్రజల కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ అని, తెలంగాన లోనూ పార్టీ బలోపేతం కావాల్సి ఉందని టిడిపి అధినేత, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో ముఖ్య నేతలతో చంద్రబాబు నాయుడు సమావేశం అయ్యారు. తెలంగాణాలో పార్టీ పునర్నిర్మాణం పై చర్చ జరిగింది., ప్రస్తుతం ఉన్న పార్టీ పదవులు అన్ని రద్దు చేసినట్లు.., రాష్ట్ర నూతన అధ్యక్ష ఎన్నికకు త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ స్థాయిలో సభ్యత్వాల నమోదు కార్యక్రమం చేపట్టాలని చంద్రబాబు సూశించారు. తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తెచ్చేలా పని చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. అందరినీ చూడడానికి ఇక్కడికి వచ్చాను. ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క సారే వచ్చాను. మరోసారి ఇక్కడ అందరినీ కలిసి రెండు గంటలు గడుపుదామని వచ్చాను. ఇక్కడ వచ్చిన తరువాత నాకు ఇచ్చిన ప్రతి అప్లికేషన్ తీసుకున్నాను. ఇక్కడ పార్టీ నీ మరోసారి బలోపేతం చేయాలని అందరూ కోరుకుంటున్నారు.. ఇక్కడ పార్టీలో పని చేయడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నారు.. వారందరి కోసం పార్టీ బలపర్చాలని అనుకుంటున్నాము.. పార్టీ ఎలా బలపర్చాలనేది ఆలోచన చేస్తున్నాము.

ఎపిలో అరాచక పాలన

అమరావతి,ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): ఏపీలో రెడ్‌బుక్ రాజ్యామేలుతోందన్నారు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని.. హామీలను నాది గ్యారంటీ అని చంద్రబాబు పదే పదే చెప్పారు. ఇప్పుడు హామీల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పచ్చిమోసం కాదా చంద్రబాబు? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. అలాగే, అబద్ధపు లెక్కలతో, తప్పుడు శ్వేతపత్రాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'చంద్రబాబు.. ఎన్నికలప్పుడు ఈ రాష్ట్రం బాధ్యత నాది అన్నారు. పైపెచ్చు రాష్ట్రానికి రూ.14లక్షల కోట్ల అప్పులున్నాయని, అయినా సంపద సృష్టిస్తానని, హామీలకు గ్యారెంటీ నాదే అని పదే పదే చెప్పారు. తీరా అధికారంలోకి వచ్చాక రాష్ట్రం బాధ్యత ప్రజల దంటూ నైజాన్ని బయటపెట్టారు. ఇచ్చిన హామీల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పచ్చి మోసం కాదా? చంద్రబాబూ? ప్రమాణస్వీకారం చేసిన తొలి క్షణంనుంచే మీరు ప్లేటు ఫిరాయించారు. ఖజానా ఖాళీ అయిపోయిందంటూ తప్పుడు శ్వేతపత్రాలు జారీచేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. అప్పులకు వడ్డీలు కట్టాలి, అవి కట్టడానికే డబ్బుల్లేవు అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతూ లేని అప్పులు ఉన్నట్టుగా, వాటికి లేని వడ్డీలు కడుతున్నట్టుగా పదే పదే మాట్లాడి ప్రజలను మాయచేసే ప్రయత్నం చేస్తున్నారు. తల్లికి వందనం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15వేలు ఇవ్వలేదు, రైతు భరోసా కింద ప్రతి రైతుకు రావాల్సిన రూ.20వేలు రాలేదు, ఫీజు రియింబర్స్‌మెంట్ కింద రెండు త్రైమాసికాల డబ్బులు పెండింగ్, వసతి దీవెనా లేదు, సున్నా వడ్డీ లేనే లేదు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అక్క చెల్లెమ్మకూడా నెల రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18వేలు జాడే లేదు. ప్రతి ఇంటికీ ఉద్యోగం లేదా రూ. 3వేల నిరుద్యోగ భృతి ఊసే లేదు. చివరకు రూ.20వేలు ఇస్తానన్న మత్స్యకార భరోసా అడ్రస్సే లేదు. పేదలకు అత్యవసరమైన ఆరోగ్యశ్రీ చెల్లింపులు రూ.1600 కోట్లు పెండింగ్. ఇంటికి వచ్చి పెన్షన్ ఇచ్చే విధానం ఆగిపోయింది.ఇంటికి వచ్చే రేషన్ నిలిచిపోయింది. వాలంటీర్లను మోసం చేశారు, విత్తనాలకోసం రైతులు క్యూలో నిలబడే పరిస్థితిని తీసుకువచ్చారు. పంటలకు ఉచిత బీమా ఎగరగొట్టారు. బడుల్లో టోఫెల్ పీరియడ్ రద్దుచేశారు. విద్యా కానుక కిట్లు పంపిణీ అరకొరగానే, అదికూడా అస్తవ్యస్తం. మధ్యాహ్న భోజనం పథకంలో రోజుకో మెనూ పద్ధతి పోయింది. ఇంగ్లిషు మీడియం గాడితప్పింది.

విజయవాడలో సైబర్ క్రైమ్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత, బోండా ఉమా, గద్దే.రామ్మోహన్ తదితరులు

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి..
- మైన్స్ శాఖలో పూర్తి స్థాయిలో ప్రక్షాళన చెయ్యడం జరుగుతోంది....
- తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరు.....
- సమన్వయ లోపాలని అధిగమించే ప్రయత్నం చేయాలి..
- సచివాలయం సేవలు వినియోగించుకోవాలి
- మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్..

ఉచిత ఇసుక విధాన అమలు ప్రభుత్వ లక్ష్యం

రాజమహేంద్రవరం, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక):రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఆశయంతో ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమలు చేస్తున్న దృష్ట్యా వాటిని ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకుని వెళ్ళే బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ఎక్సైజ్, మైన్స్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇసుక సరఫరా విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్రతో పాటు మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, ఎస్పి డి.నరసింహ కిశోర్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ, ముప్పిడి వేంకటేశ్వర రావు, ఆదిరెడ్డి అప్పారావు, ఇంచార్జీ జెసి జి.నరసింహులు, మైన్స్ ఏడి ఎమ్.సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ సిఈ పుల్లా రావు, ఎస్ఈ ఎస్.శ్రీనివాస రావు, డిఎల్ఎస్ఏ సభ్యులు, లారీ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 47 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ పాయింట్ వద్ద, 71 లక్షల మెట్రిక్ టన్నుల డిసిల్టేషన్ పాయింట్ ఉచిత ఇసుక అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పాలసిపై కొంత ప్రజల్లో అపోహలు ఉన్నాయి, వాటినీ పరిష్కారం చెయ్యాల్సి ఉందన్నారు. ఇప్పుడు నిర్మాణాలు చేపట్టి నిర్మాణ రంగ పురోగతిలో ఉండడం జరుగుతోందని తెలిపారు. అదే సమయంలో ఈ రంగంలో ఆధారపడ్డ వారి జీవన భృతి కూడా దృష్టిలో ఉంచుకొవడం జరిగిందన్నారు. లారీ అసోసియేషన్ సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒకటి రెండు నెలలు వేచి ఉంటే మీకు ప్రయోజనం చేకూరేలా సానుకూల నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న ధరలకు అనుగుణంగా వినియోగ దారులకు ఇసుక అందించాలన్నదే మన ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన ఉచిత ఇసుక రవాణా, చివరి వినియోగ దారులకు చేరే ప్రక్రియపై సమగ్రంగా సమీక్ష చెయ్యడం జరిగిందన్నారు. త్వరలో మరో 11 రీచ్ లని కూడా అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని పేర్కొన్నారు. శాఖల మధ్య సమన్వయం లోపం కనిపిస్తుందని, ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేలా ప్రతి కృషి చేయాల్సి ఉందని రవీంద్ర పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సామాన్యుడికి ఇసుక అందించాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పేదలకు, ఇళ్ళ నిర్మాణం చేసే వారికీ ఇసుకని అందుబాటులోకి తీసుకుని వెళ్ళే క్రమంలో వాస్తవ పరిస్థితికి అనుగుణంగా లభ్యత ఉండెలా చర్యలు తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఉచితంగా వినియోగ దారులకు ఇసుకను అందించాలనే ఉన్నత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి, ఆమేరకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కేవలం ఆపరేషనల్ ఖర్చులను మాత్రమే వసూలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో పూర్తి స్థాయిలో ఇసుక పాలసి విధి విధానాలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉచిత ఇసుక వినియోగదారునికి అందించే క్రమంలో సమర్ధవంతంగా అమలు చేసే దిశలో సమావేశంలో ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి చర్చించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో ఉచిత ఇసుక విధాన అమలు తీరు, డిఎల్ఎస్ఎలో తీసుకున్న నిర్ణయాలను వివరించారు. సమర్ధవంతంగా ఇసుక రవాణా చేసేందుకు మూడు బృందాలు అధ్వర్యంలో రిజిస్ట్రేషన్, లోడింగ్, విజిలెన్స్ ప్రక్రియను పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ ఇసుక రీచ్ మేనేజర్‌గా ఇంచార్జీగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ డి.నరసింహ కిషోర్, ఇంచార్జి జేసీ, డిఆర్ఓజి. నరసింహులు, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ, ఆదిరెడ్డి వాసు, ముప్పిడి వెంటటేశ్వరరావు, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఆర్‌డిఓకెఎల్ జ్యోతి, ఆర్‌వి.రమణ, నాయక్, ఇరిగేషన్ సిఈ. పుల్లారావు, ఎస్ఈ శ్రీనివాసరావు, మైన్స్ ఎడి.సుబ్రహ్మణ్యం డిఎల్ఎస్ కమిటీ సభ్యులు తదితతులు పాల్గొన్నారు.

అభివృద్ధికే ప్రజలు పట్టం కడతారు

సోమశిల పనులు అర్ధాంతరంగా నిలిపివేత

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి

నెల్లూరు, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): సోమశిల ప్రాజెక్ట్ హైలెవల్ కెనాల్ పనులను జగన్ ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రశ్నించారు. కాంట్రాక్టర్ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయకుండా పారిపోయారని ఆరోపించారు. శనివారం నాడు జెడ్పీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మీడియాతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వం సోమశిల పనులు చేయలేదు కాబట్టే, తాను ఆ పార్టీ నుంచి బయటకు వచ్చానని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వంలో చాలా పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని అన్నారు. ఎమ్మెల్యేలతో కలసి స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ముందుకు వస్తే, ఆ పనులను పూర్తి చేయడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. నెల్లూరు జిల్లాలో 80 శాతం వ్యవసాయ ఆధారిత ప్రాంతమేనని వెల్లడించారు. సోమశిలకు వరద వచ్చి సోమేశ్వర ఆలయం కొట్టుకుపోతే, వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉద్ఘాటించారు. అభివృద్ధి, పనులు చేసిన వారిని ప్రజలు మరచిపోరని అన్నారు. అభివృద్ధి చేస్తే ప్రజలు పట్టం కడతారని అనడానికి తానే నిదర్శనమని గుర్తుచేశారు. పెన్షన్ల పంపిణీ వలంటరీ వ్యవస్థ ఉంటేనే సాధ్యమవుతుందని జగన్ ప్రభుత్వంలో చెప్పారని.. కానీ కూటమి ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థతో పనిలేకుండానే ఫించన్లు పంపిణీ చేసి చూపించామని గుర్తుచేశారు.

అమన్ సెహ్రావత్ పతకం సాధించటం అభినందనీయం

అమరావతి,ఆగస్టు 10(ఆంధ్రపత్రిక): పారిస్ ఒలింపిక్స్‌లో భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్ కాంస్య పతకాన్ని సాధించడం ఆనందాన్ని కలిగించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. రెజ్లింగ్ విభాగంలో మన క్రీడాకారుల ప్రతిభ ప్రశంసనీయమన్నారు. వినేశ్ ఫోగాట్ దురదృష్టవశాత్తూ ఫైనల్ పోటీకి దూరమయ్యారని చెప్పారు. అమన్ పతకం సాధించడంతో క్రీడాభిమానులు సంతోషంగా ఉన్నారని పవన్ కల్యాణ్ తెలిపారు.

నాగమానసాదేవికి ప్రత్యేక పూజలు

సుధాస్వామి ఆధ్వర్యంలో అభిషేఖాలు

విజయవాడ, (గవర్నర్‌పేట), ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): విజయవాడ లెనిన్ సెంటర్ సిఆర్‌డిఎ కార్యాలయం ప్రక్కన రైవేస్ కాలువగట్టు పైన వెంసేసియున్న ఓం శ్రీషిరిడీ నాగసాయి బాబా మరియు శ్రీ నాగమానసాదేవి అమ్మవారి మందిరములో స్వయంభుగా అనుగ్రహించి వెలసిన జగన్మాత నాగలోకరాని శివపుత్రిక శ్రీ నాగమానసాదేవి అమ్మవారికి శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకపూజలు అభిషేఖాలు హరతులు ఘనముగా సుధాస్వామి ఆధ్వర్యంలో జరిగాయి. మందిరము ప్రక్కన ప్రవహిస్తున్న కృష్ణ గోదావరి నది అమ్మవార్లకు పసుపుకుంకమా తాంబూలం వస్త్రం సమర్పించి నదికి పూజలు చేసారు. శ్రీనాగమానసాదేవి అమ్మవారికి మహిళలు మొక్కులు తీర్చుకొని కుంకుమ పూజలు చేసి కోరినకోరికలు తీర్చే కల్పవల్లి కొంగుబంగారమై మమ్ములను కాపాడమని మహిళలు, భక్తులు భజనలు సంకీర్తనలు చేసారు. పెళ్లికాని వారు, సంతానము లేనివారు, ఉద్యోగం, ఆరోగ్యం లేనివారు వ్యాపారంలో అభివృద్ధి చదువులో ఉతిర్ణత కోసం, సొంత ఇంటినిర్మాణము చేసుకోవాలని మహిళలు అమ్మవారికి పూజలు చేసారు. భక్తులు అరటిగెలలు, వేపాకు, చీరలు గాజులు పసుపు కుంకుమ పువ్వులు దండలు గజమాలలుతో అమ్మవారిని అలంకరించారు. ప్రసాదముగా పొంగళి, అంబలి, పులిహోర, కాదంభ ప్రసాదం బెల్లం జీలేబి అమ్మవారికి సమర్పించారు. శ్రీ నాగమానసాదేవి అమ్మవారు భక్తులకు నదిలో నిజరూప దర్శనం, సర్పరూపములో అనుగ్రహించి దర్శనం ఇచ్చారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని హరతులిచ్చారు. అమ్మవారిని పూజిస్తే కుజుదోషం కాలసర్ప నాగదోషం శనిగ్రహ పీడలు శాంతిస్తాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో భక్తులు వల్లభదాసు మాధవరావు విజయలక్ష్మి దంపతులు వెన్న రామఆంజనేయులు లక్ష్మి రమాదేవి దంపతులు వరలక్ష్మి పద్మ ధనలక్ష్మి ఇందిర భవాని తదితర భక్తులు పాల్గొన్నారు. అనంతరం మందిరంలో అన్నసమారాధన జరిగింది. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని శ్రీ నాగసాయిబాబా వారికి, శ్రీ నాగమానసాదేవి అమ్మవారిని దర్శించి పూజలు చేసారు.

గ్రామ పంచాయతీలు, సర్పంచ్‌ల వ్యవస్థ బలోపేతం

- డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): గ్రామ పంచాయతీలు, సర్పంచ్‌ల వ్యవస్థ బలోపేతానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కీలకమైన గ్రామీణ వ్యవస్థకు జీవం పోయాలన్నదే తమ తపన అని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆర్థికంగా గ్రామ పంచాయతీలను పరిపుష్టంగా చేయాలనే సంకల్పంతోనే గ్రామ సభల నిర్వహణ, జల్‌జీవన్‌మిషన్ నిధుల వ్యయంపై పల్స్ సర్వే, స్వాతంత్య, గణతంత్ర వేడుకల నిర్వహణకు పంచాయతీలకు నిధుల పెంపు నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు కోసం గ్రామ సభలను రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేసారి నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో ఏ పనులు చేయాలి? దేనికి ప్రాధాన్యం ఇవ్వాలి? ఎలాంటి పనులకు ఆమోదం తెలపాలి? అనే విషయాలనే గ్రామసభల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటారన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు తగ్గిన వరద

పదిగేట్లు మాత్రమే ఎత్తి నీటి విడుదల

శ్రీశైలం, ఆగస్టు 10 (ఆంధ్రపత్రిక): కృష్ణ ఎగువ పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి నీటి ప్రవాహం తగ్గు ముఖం పట్టింది. శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి ఎగువ జూరాల నుండి 1,84,786 క్యూసెక్కులు, తుంగభద్ర ద్వారా 17,916 క్యూసెక్కుల నీటితో కలిపి 2,02,702 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయానికి చేరుతున్నాయి. శ్రీశైలం పది గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువ నాగార్జునసాగర్‌కు 2,69,280 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం నీటి మట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 882.50 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215 టిఎంసిలకుగాను ప్రస్తుతం 201.588 టిఎంసిలుగా నమోదయింది. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి హంద్రీనీవా సుజల స్రవంతికి (ముచ్చుమర్రి)కి 1203 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 25,000 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1020 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎడమ గట్టు భూగర్భజల విద్యుత్తు కేంద్రంలో 37,540 క్యూసెక్కుల నీటితో 16.649 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తున్నారు. 29,888 క్యూసెక్కుల నీటితో 15.215 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని చేస్తూ దిగువ సాగర్‌కు 67,428 క్యూసెక్కులు, పది గేట్లతో కలుపుకొని 2,36,708 క్యూసెక్కులన్నిటిని విడుదల చేస్తున్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com